ప్రజాశక్తి

Vol. 2, no. 37

(Feb. 9, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 37

(Feb. 9, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

12 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 9–2–47 ఆదివారం [సంచిక 37

బెంగాల్ కమ్యూనిస్టు పత్రికా ప్రెస్‌లో తిరిగి సోదా

కలకత్తా, జనవరి 8

బెంగాలు కమ్యూనిస్టు దినపత్రిక 'స్వాధీనత' అచ్చువేయబడుతూన్న 'గణశక్తి' ముద్రాలయాన్ని ఈవేళ సి. ఐ. డీలు సోదా చేశారు.

మొన్న అయిదవ తేదీని కలకత్తాలో జరిగిన సర్వవ్యాపిత సమ్మె సందర్భంలోనట, ఈ సోదాలు జరపడం.

"ఆహార పంపకంలో కేంద్ర ప్రభుత్వ అసమర్థత"

కాంగ్రెస్‌పైనే అవిశ్వాసానికి దారితీస్తూంది"

అస్సాం రాష్ట్ర కాంగ్రెసు తీర్మానం

గౌహతి, ఫిబ్రవరి 6

అస్సాంరాష్ట్ర కాంగ్రెసుకమిటీ అవసర సమావేశం జరిగింది. గ్రూపుల సెక్షన్లలో అస్సాం చేరడానికి అస్సాం రాజ్యాంగ ప్రతినిధులు అంగీకరించరాదని అస్సాం అసెంబ్లీ ఇచ్చిన తాకీదును వీరు బలపరుస్తూ తీర్మానించారు. గోపీనాథ బార్డొలాయ్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇలాఅన్నారు.

"అస్సాం ప్రజలందరూ ఏకగ్రీవంగా మాట్లాడాలి. రాజ్యాంగసభ విషయంలో లీగు తన దృక్పధాన్ని మార్చుకుంటే సెక్షన్లలో కూర్చొని చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాము.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యుడు ఫకీరుద్దీన్ అలీఅహ్మద్ ఇలా అన్నాడు:

"భారత దేశాన్ని విడిచిపెట్టడానికి బ్రిటిష్ వంగా కోరుతున్నదా అనేది నాకు సందేహంగాఉంది. ఎలాంటి పరిస్థితులు ఏర్పడినా పదేవారికి ఓటుండాలి. ఇలా అయితే యుక్త వయస్కులైన కార్మికులందరికి వోటింగు హక్కుండాలి. ఏ పని చేయని కోటీశ్వరులకు వోటింగుహక్కు దొరకదు."

ప్రశ్న: వరుసగా ఉన్న రాష్ట్రాలు స్వతంత్రం ప్రకటించడం, అక్కడొకటి, మరొకచోట ఒకటి స్వతంత్రం ప్రకటిస్తే ఇబ్బంది ఏర్పడదా?

గాంధీజీ: "ఇబ్బంది ఉండదు. బెంగాలు స్వతంత్రం ప్రకటించి తన రాజ్యాంగాన్ని తాను నిర్మించుకుంటే మిగతా వారూ అలాగే చేస్తారు. ఏ. గ్రూపు మంచి రాజ్యాంగాన్ని తయారుచేస్తే, మిగతాగ్రూపులుగూడా దానిని అనుసరించి తీరుతాయి."

సంస్థానాలనుగూర్చిగాంధీజీ ఇలాఅన్నాడు "సంస్థానాధిపతులు చైతన్యవంతమైన భారతదేశంలో ప్రజాసేవకులుగా మాత్రమే ఉండగలరు. రైతులపై రాజులను పోటీపెట్టేంత ద్రోహానికి బ్రిటిష్ పూనుకుంటుందా? అసలు మనం బ్రిటిష్‌పై ఎందుకు ఆధారపడాలి? భారతదేశం నిర్ణయించిన స్వతంత్రాన్ని బ్రిటిషూ, రాజులూ [illegible] అపలేరు."

ఆహార పంపకంలో కాంగ్రెస్‌పై విశ్వాసంపోతున్నది

అహార విషయమై ఒకతీర్మానంచేశారు.

"ఇప్పుడున్న ఆహార క్లిష్టపరిస్థితిని ఆందోళనతో గమనిస్తున్నాము. ఆహారాలను దిగుమతులుచేసే రాష్ట్రాల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఒకకాంగ్రెసురాష్ట్రం మరొక కాంగ్రెసురాష్ట్రం యెడల కనబరచే వైముఖ్యం తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెస్ సభ్యులుండికూడా కాంగ్రెసు రాష్ట్రాలకు సరిగా ఆహారపంపకం చేయలేకపోవడం, వీని మూలంగా కాంగ్రెసుసంస్థ మొత్తం మీద అపనమ్మకం ఏర్పడుతున్నది.

"కాబట్టి అఖిల భారతదేశ ప్రాతిపదిక మీద ఆహార వస్తువుల కంట్రోలును పునర్నిర్మించాలి, లేదా తక్షణమే కంట్రోలునే తొలగించాలి అని అఖిలభారత కాంగ్రెసు కమిటీని, కేంద్ర పార్లమెంటరీబోర్డును కోరుతున్నాము."

కేంద్ర ప్రభుత్వపు అసమర్ధమైన కంట్రోలు పద్ధతి

సరఫరాశాఖామంత్రి వైద్యనాథ ముఖర్జీ మాట్లాడుతూ, ఈ ఆహార వస్తువుల కొరతకు కారణం, కేంద్ర ప్రభుత్వపు అసమర్ధమైన కంట్రోలు పద్ధతే కారణమన్నాడు.

బ్రిటన్ స్వతంత్రాన్ని ఆపలేదు

ఏ రాష్ట్రానికది రాజ్యాంగం నిర్మించుకోవాలని గాంధీజీ

ధరంపురం, ఫిబ్రవరి 7

గాంధీజీ కొన్ని ప్రశ్నలకు ఇలా సమాధానమిచ్చాడు:

"భారతదేశం సిద్ధంగాఉన్నప్పుడు, బ్రిటిష్ వారు గాని, రాజులుగాని- వారందరు కలిసినా గాని ఆపలేరు. స్వతంత్రమనేది దేశం యావత్తుకూ ఒకటిగానే ఉంటుంది. రాజులు స్వతంత్రం ప్రకటించడం మంచిదని సలహా ఇస్తున్నాను.

"ప్రజలకు శరీర కష్టంలో ఏకో పాయ [illegible]

పంజాబ్ ఆర్డినెన్సు బ్రహ్మాండమైన వ్యతిరేక ప్రదర్శనం

180 మంది అరెస్టు

లాహోరు, ఫిబ్రవరి 7

ఇక్కడ అన్ని మసీదులలోను సభలు జరిగాయి ఢిల్లీనుండి వచ్చిన లీగు నాయకుడు మహమ్మద్ ఇస్మాయిల్‌ఖాన్ మొదలైనవారు పాల్గొన్నారు. వీరందరూ సభల నుండి ఊరేగింపులుగా బయలుదేరి కోచీగేటు వద్ద బ్రహ్మాండమైన సభ జరిపారు. మియా మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పౌరహక్కులను పునరుద్ధరించేవరకు తాము నిదుర పోరాదన్నాడు.

మియా మహమ్మద్ షరీఫ్‌ను మరి 180 మందిని పోలీసులు ఆర్డినెన్సుక్రింద అరెస్టు చేశారు.

అసఫాలీ అమెరికా ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

అమెరికాకు భారత ప్రభుత్వ రాయబారిగా అసఫాలీ ఈరోజు బయలుదేరాడు. అసఫాలీగారిలా చెప్పారు:

"ప్రజలకెంతో ముఖ్యమైన ఘటనలు జరుగుతున్న రోజులలో నేను దేశం విడిచి వెళుతున్నాను. స్వతంత్ర ప్రియులైన అమెరికాలో నా కర్తవ్యం నెరవేర్చేందుకు పోతున్నాను. [illegible] దేశాల మైత్రికోసం నా శాయశక్తులా నేను నెరవేరుస్తాను."

ఆయన కరాచీనుండి విమానం ద్వారా అమెరికా వెళతారు.

ఆర్డినెన్సు వ్యతిరేక దినోత్సవం ఫిబ్రవరి 9

రాష్ట్రమంతటా ఊరేగింపులు, సభలు, జరపాలి

రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ అధ్యక్షుని ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 7

మదరాసు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వి. చక్కరయ్యచెట్టి ఇలా ప్రకటిస్తున్నారు.

"మదరాసు ప్రభుత్వం ప్రకటించిన ఆర్డినెన్సుకూ, అందుకు సంబంధించిన బిల్లుకు వ్యతిరేకంగా అసమ్మతిని తెలియజేసేందుకు, రాష్ట్రంలోని కార్మికులందరు ఫిబ్రవరి 9 వ తేదీని బహిరంగసభలు, ప్రదర్శనాలు జరపాలని కోరుతున్నారు.

"హాదుల హక్కులపై దాడిచేసే ఆర్డినెన్సును ఉపసంహరించుకునే వరకు రాష్ట్రంలోని కార్మికులు, ఇతర స్వతంత్ర ప్రియులు విశ్రాంతి తీసుకోకూడదు."

ఫిబ్రవరి 11న రషీదాలీ 'డే' జరపండి

నిర్బంధ విధానాన్ని నిరసించండి

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్, ప్రధాన కార్యదర్శి, వీరమాచనేని మధుసూదనరావు గారిలా ప్రకటిస్తున్నారు:

ఆజాద్‌హింద్ ఫౌజ్ నాయకుడు రషీదాలీని మాత్రం ప్రభుత్వం విడుదలచేయకుండా నిర్బంధించివుంచింది. భారతదేశంలో ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికులను, నాయకులను శిక్షించడానికిగాని, విచారించటానికిగాని బ్రిటిష్ ప్రభుత్వానికి అధికారంలేదని మొదటిసారిగా ఆందోళన చేసింది విద్యార్థులు. కలకత్తా విద్యార్థులు 1945 సం॥ నవంబరులో చరిత్రాత్మకమైన ఐక్య ప్రదర్శనాలకు నాయకత్వం వహించి, ప్రాణాలను సహితం లెక్కచేయక బ్రిటిషు సందతుపాకులను సహితం లెక్కచేయక విజయాన్ని సాధించారు. ఆనాటి ఆందోళన ఫలితంగా సైనిక నాయకులు విడుదల చేయబడ్డారు. కాని రషీదాలీమాత్రం విడుదల చేయబడలేదు. రషీదాలీ విడుదలకు ఊరేగింపులు, సభలద్వారా తీవ్ర ఆందోళన చేయండి.

ఈ సందర్భంలోనే దేశ వ్యాపితంగా సాగుతున్న నిర్బంధ విధానాన్ని నిరసిస్తూ ఆందోళన చేయండి. ముఖ్యంగా మద్రాసు ఆర్డినెన్సును రద్దుచేయవలెనని తీర్మానాలు తంతులద్వారా ఆందోళన చేయాలి. ప్రతిస్థానిక సంఘం దీనినే సర్క్యులర్‌గా భావించి కార్యాచరణకు పూనుకోవాలి.

రైతుల ఇండ్లపై ఏనుగులు

రైతు నాయకులపై కేసులు

మందసా ఎస్టేటులో దుర్ణయాలు

(మా విలేఖరి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 4

మందసా ఎస్టేటులో పాత బకాయిల వసూళ్ళకని గ్రామాలమీద ఏనుగులతో దండెత్తుతున్నారని వార్తలు వస్తున్నాయి. జనవరి మొదటివారంలో భాదపల్లి గ్రూపుకు చెందిన గ్రామాలపైబడి ఏనుగులతో ఇండ్ల కప్పులు పీకించారు. తుపాకులతో ప్రజలను భయపెట్టి డబ్బు వసూలుచేశారు. సోంపేట తాలూకా రైతుసంఘం తరపున కామ్రేడ్సు మామిడి పద్మనాభం, గానుగుల తరుణాచారి, రాంబుడ్డి సాదరిగార్లు ఎస్టేటు రివిన్యూ ఇన్‌స్పెక్టరు గారిని కలుసుకొని రైతులపై యీ విధంగా జబర్దస్తీ చేయటం అక్రమం, అన్యాయమనీ చెప్పినందుకుగాను, ఈ ముగ్గిరి మీద క్రిమినల్ కేసు పెట్టారు. ఇట్లాగే భాదపల్లి గ్రూపులో 22 మంది రైతులమీద, రైతుసంఘ ఆర్గనైజరు బత్తిన కామరాజుమీద మరొక కేసు పెట్టారు.

మందసాఎస్టేటు ఉద్యోగస్తులు ఏనుగులతోను, తుపాకులు, పిస్తోళ్ళతోనూ గ్రామాలపైబడి అక్రమపు వసూళ్ళు. శిస్తు బకాయిలు వసూలుచేయటం పరిపాటయిపోయింది. ఈ ఎస్టేటులో యకరు 1కి 25/- 30- శిస్తు రేట్లు ఉన్నాయి. అమానీ గ్రామాలలో పండిన పంటలో మూడోవంతు జమీందారే కాజేస్తాడు. ఈ విధంగా రైతులనుండి ఏటేటా 2 లక్షల 70 వేల వసూలు చేస్తాడు. నీటి వనరులకు ఏనాడూ కాని ఖర్చుపెట్టిన పాపానపోలేదు. తలకు మించిన శిస్తులవల్ల పంటలుపోయి, దీనికి తోడు వర్షాభావం క్రిందికిపోయినతరువాత అక్కడనుండి వచ్చే ఆర్థికసహాయం లేకపోవడంతో రైతులు శిస్తు బకాయిలలో మునిగిపోయారు. 1940 లో మందసా కాల్పుల తరువాత జమీందారు మనుష్యులు, సాయుధులైన పోలీసుల సహాయంతో గ్రామాలమీద పడి దండిగింటలు, వంటపాత్రలతోసహా తీసుకుపోయారు. గ్రామాలను నానాభీభత్సం చేశారు. తిరిగి 1944 లో తాళభద్రగ్రామం మీద పోలీసుల సహాయంతో ఏనుగులతో దండెత్తివెళ్ళి, రైతులను ఏనుగులతో కుమ్మించారు. ఎస్టేటు ఉద్యోగస్తులు రైతులు, భయభీతులై పారిపోతే, ఇండ్లలోనున్న స్త్రీలను బయటికిలాగి ఏనుగులతో కుమ్మించారు. దీని మీద ప్రభుత్వం విచారణజరిపి ఆ విషయాన్నంతా గప్‌చిప్‌గా దాచివేసింది.

ఆర్డినెన్సుపై అసెంబ్లీ చర్చ

అసాధారణఅధికారాలుతగ్గించాలి

మద్రాసు, ఫిబ్రవరి 7

నిన్నటిరోజు మధ్యాహ్నం తిరిగి ఆర్డినెన్సును ఉపసంహరించి, ఖైదీలను వదలాలన్న కామ్రేడ్ వల్లమర్రి వెంకటేశ్వర్లుగారి తీర్మానం మద్రాసు అసెంబ్లీలో చర్చకు వచ్చింది.

వెంకటేశ్వర్లుగారి తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ పేరిత్సి [illegible] మాట్లాడారు. తంజావూరు జిల్లా ముస్లింలపై హిందువులు అన్యాయం చేశారు. ఓ.నపక్ష నాయకుడు చెప్పినమాటలు సరికాదన్నాడు. ఆర్డినెన్సు రాకపోయివుంటే ఏవో కొంపలంటుకుపోయేవని. ఏ యదార్థాంశాన్ని [illegible]

చెప్పారు. ధాన్యాన్ని మిగలకుండా కొల్లగొట్టేవారన్నాడు. మిరాశీవారులపై కమ్యూనిస్టులు దౌర్జన్యం చేస్తున్నారని విపరీతమైన అతిశయోక్తులతో ఈయన ఉపన్యసించాడు.

ప్రత్యేక అసాధారణ అధికారాలు ఉపయోగించక తప్పదన్నారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రతినిధిగా ఉన్న యూరపియన్ సర్ స్టువర్టుటామ ఆర్డినెన్సును బాగా బలపరచాడు.

వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారు తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ, ఆర్డినెన్సు అత్యవసరమైనదని, కాంతికి దోహదకరమని చెప్పారు. కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టులు వెలుపూడిప్రజలనుకొట్టారని, స్త్రీలను కొల్లరని ఆరోపణలు చేసింది.

సత్ సాహెబ్ (లీగు) మాట్లాడుతూ 1942 లో కాంగ్రెస్‌వారు అశాంతిని రెచ్చగొట్టారని, ఇప్పుడు కమ్యూనిస్టులు అదే పద్ధతి అవలంభిస్తున్నారని అన్నారు.

"కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి ఆర్డినెన్సును అమలుపరచడం దురదృష్టకరం. నేనీ ఆర్డినెన్సును వ్యతిరేకిస్తున్నాను. నేను కమ్యూనిస్టులకు శత్రువును. కాని కమ్యూనిస్టు చర్యలను అపడానికి ఈ ఆర్డినెన్సు అవసరం కాదని, ఉన్న చట్టాలు చాలునని భావిస్తున్నాను."

అసాధారణ అధికారాలు తొలగించాలి

వైద్యనాథయ్యర్ (కాంగ్రెస్) ఇలా ఉపన్యసించారు:

"దేశంలో అరాజకం ఉన్నదన్నమాట వాస్తవం. కమ్యూనిస్టు సభ్యులు తప్ప మిగతావారు దీన్నంగీకరిస్తారు. అరాజకాన్ని అణచవలసిందే ఒప్పుకుంటారు. కాని ఈ ఆర్డినెన్సు అవసరమా లేదా అనేదే ఇప్పటి సమస్య. ఇప్పుడున్నట్లుగా అయితే ఈ ఆర్డినెన్సులో చాల తీవ్రమైన అధికారాలున్నవి. పోనీ ఇవి తొలగించినా ప్రతిపక్షంవారు ఆక్షేపించవనే ఆక్షేపిస్తారు. ఇక యూరపియన్ సభ్యుని మాటలు గమనించ నిపలేదు. ఆయన పూర్వపు ఆర్డినెన్సునూ బలపరచారు, దీనినీ బలపరుస్తున్నారు.

"నా స్వంత అభిప్రాయమేమంటే ఈ అసాధారణ అధికారాలను తొలగించి, ఇంత కన్నా తక్కువ ఆక్షేపణకరమైన చట్టాన్ని చేయడం మంచిది. అలా ఈ బిల్లును ప్రవేశపెడతానని ప్రధానమంత్రి వాగ్దానంచేశారు. నేను కమ్యూనిస్టు సానుభూతిపరుడను కాను. హింసను ఎదుర్కొనక తప్పదు. కాబట్టి ఈ ఆర్డినెన్సులోని అధికారాలను తగ్గించమని మంత్రివర్గాన్ని కోరుతున్నాను."

తర్వాత ముస్లిముల విషయమై లీగుపార్టీ నాయకుడు చెప్పిన మాటలకు సమాధానమిస్తూ ముస్లిములకు అన్యాయం జరగలేదన్నాడు. అశాంతిని అణచడంలో క్రూరపద్ధతులు పనికి రావని ముగించారు.

పోలీసులకు సర్వంక్షశాధికారాలు కూడదు

[illegible] (లీగు) మాట్లాడుతూ "ఈ ఆర్డినెన్సు క్రింద [illegible] అధికారాలు పోలీసులకు సంక్రమిస్తున్నవి. పుంగనూరులో అమాయకులను అరెస్టుచేశారు. అవరితర్తి [illegible]

స్వాతంత్ర్యం పేరుతో బానిసత్వానికి బందోబస్తు

లీగు తీర్మానాల అంతర్యం ముస్లిం ప్రజానీకం గుర్తించాలి

అఖిలభారత ముస్లింలీగ్ వర్కింగు కమిటీ రాజ్యాంగ సభలో ప్రవేశించకూడదనే నిర్ణయానికి రావడమే కాకుండా దానిని రద్దు చేయాలని కోరుతూ తీర్మానించింది. ఈ నిర్ణయం స్వాతంత్ర్య శక్తులయిన కాంగ్రెసు -

కాంగ్రెసువాదుల ధైర్యానికి కారణం సామ్రాజ్యవాదులతో పోరాటానికి ముస్లిం ప్రజాసామాన్యాన్ని కూడగట్టుకొంటున్నామనీ కాదు. సామ్రాజ్యవాదుల ఎత్తుల తల క్రిందుల చేసేటందుకై ప్రయత్నిస్తున్నామనీ కాదు.

పరాధీనతే మిగులుతుంది

లీగ్ ప్రజలను మోసగిస్తున్నారు

లీగునాయకుల ధోరణి

కాంగ్రెస్ నాయకుల ధోరణి

పాకిస్తాన్‌కు పునాది

జరగవలసిందేనని వట్టిబడుతున్నారు. గ్రూపులలో చేరడానికి రాష్ట్రాలకు స్వేచ్ఛను నిరాకరిస్తున్నారు. లీగుయొక్క ప్రజాతంత్ర విరుద్ధమైన ఈకోర్కెను సామ్రాజ్యవాదులు డిసెంబరు 6 వ తేదీనాటి వ్యాఖ్యానంలో అంగీకరించారు. నేడది ప్రజల్లో ఒక భాగమయి కూర్చుంది.

హిందువులు ఏదో పెత్తనం చలాయిస్తున్నారనీ, ఆ ఇబ్బంది నుండి ముస్లిం ప్రజలకు రక్షణ యివ్వడానికే రాష్ట్రాలు గ్రూపులుగా ఏర్పడేవిషయానికి ప్రాముఖ్యత ఇవ్వాలనీ అనికోరాడు. లీగ్ నాయకులు ...

ముస్లిములంతా ఆలోచించండి

బ్రిటిష్ ప్రభుత్వం వేపు

హిందూ - ముస్లిం ఐక్య పోరాటాలు

ఇతర తీర్మానాలు

లీగ్ ముందు రెండు మార్గాలు

కాంగ్రెసు నాయకుల రాజీ ధోరణి ముస్లింప్రజలను ఆకర్షించలేదు

జి. అధికారి

అతనికి అమితపరచేలాగ అంగీకరింప చేయాలి. అల్లాగనైతేనే లీగ్ సహాయ నిరాకరణమాని రాజ్యాంగసభలో చేర ...

రాష్ట్రంలోని కొండజాతుల ప్రజలపై సమిష్టి జరిమానాలు వేయడాన్నీ. పూటీకత్తు ఖైదీలను వప్పుచెప్పాలని కోరడాన్ని ఖండించారు.

కాంగ్రెసు-లీగునాయకులవిధానం వినాశకరమైనది

(మిగతా 12 వ పేజీలో)

పైశాచికశాసనాలు అరాచకాన్ని ఎన్నడూ అణచలేవు

దీనిని ఆంధ్ర కాంగ్రెసు నాయకులు ఆమోదించడంలేదు

రేపల్లె తాలూకా కాంగ్రెసు కార్యదర్శి

రేపల్లె, జనవరి 31

రేపల్లె తాలూకా కాంగ్రెసు కార్యదర్శి వల్లభదాసు సుబ్బరామయ్యగారు యిలా ప్రకటిస్తున్నారు :

ప్రజా ప్రభుత్వం ప్రజాస్వాతంత్ర్యాన్ని అరికట్టే యీ ఆర్డినెన్సును పెట్టడం సామాన్య పౌరసత్వ హక్కులకు భంగకరం. ఇది అన్యాయం, అక్రమం కూడాను. ప్రజారక్షణకు సామాన్య శాసనాలు చాలును. అందువల్ల ప్రజాశాంతిని రక్షించే యీ ప్రజారక్షణ ఆర్డినెన్సును వెంటనే రద్దుపరచాలి

మనము రాజకీయభేదాలు పాటించక, పౌరసత్వ హక్కులకు భంగములేకుండా చూచుకోవలయును. లేనిచో రేపు "మీకు బెబ్బెబ్బే మీయబ్బకు బెబ్బెబ్బే" అన్న సామెత లాగ దీనిఫలితం దారుణంగా పరిణమించవచ్చు.

గుంటూరుజిల్లాకిసాన్ కాంగ్రెసు కార్యదర్శి

దోనేపూడి, ఫిబ్రవరి 2

గుంటూరు జిల్లా కిసాన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణగారు నిరంకుశ ఆర్డినెన్సును ఖండించుతూ ఈ విధంగా ప్రకటిస్తున్నారు :

ప్రపంచమంతటా ఆసియాలోను వచ్చిన స్వాతంత్ర్య వెల్లువ భారత దేశానికి కూడా సోకి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని నాశనం చెయ్యడానికై అనేక ప్రజా పోరాటాలు వచ్చాయి. అవి చూచి సామ్రాజ్యవాదులకు గంగవెర్రులెత్తి ప్రజా పక్షాలకు అధికార మిచ్చి తెరచాటున ఉండి నాటక మాడ సాగారు. ప్రధానంగా కార్మిక కర్షక సంఘటిత శక్తితో కృషి చేస్తూన్న అతివాదులు ఎప్పటికప్పుడు సామ్రాజ్యవాదుల కుట్రను బయలుపరచుటలో కన్నుకుట్టి తాటి యొద్యమ శక్తులలో యున్న చీలికలు, రాజీ పంథా నాధారంగా గొని ఈ ఆర్డినెన్సును సృష్టించింది. ఫలితంగా దొంగవ్యాపారులకు, జమీందారులకు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా రైతు, కూలి, ప్రజల హక్కుల సాధనకు, అందరికీ తిండి బట్ట కావాలని పోరాడే కమ్యూనిస్టుపార్టీని తొలిదెబ్బతీసింది. అట్టి పరిస్థితులలో ప్రధాని ప్రకాశంగారి ప్రకటన కాంగ్రెసు ఆశయాలకు కళంకాన్ని తెస్తుంది. సామ్రాజ్యవాదుల భ్రమలో పడే ట్లు చేస్తుంది.

నెల్లూరుజిల్లాకాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

నెల్లూరు, ఫిబ్రవరి 1

నెల్లూరుజిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి మన్నేపల్లి హనుమంతరావుగారు ప్రకాశం ఆర్డినెన్సును ఖండించుతూ ఇలా వ్రాయుచున్నారు :

"నేటి ఆర్డినెన్సు ప్రజాస్వామిక సిద్ధాంతాలకు విరుద్ధమైనది. కాబట్టి దీనిని వెంటనే ఉపసంహరించుకో గోరెదను."

పుత్తూరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు

బళ్లారిజిల్లా కాంగ్రెసు నాయకుల ఖండన

ఆదోని, ఫిబ్రవరి 2

బళ్ళారి జిల్లా కాంగ్రెసు నాయకులైన శ్రీ కె. బలరామసింగ్, (జిల్లా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు) డాక్టరు లక్ష్మణ్, (జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు) ఎ. వెంకటరెడ్డి, (జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు) సత్యనారాయణరావు (తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి) గార్లు మద్రాసు ప్రభుత్వం జారీ చేసిన "ప్రజాశాంతి రక్షణ" ఆర్డినెన్సును ఖండించుతూ ఇది చాలా అన్యాయం, అక్రమం అని తెలియచేయుచున్నారు. ఈ నిరంకుశ ఆర్డినెన్సు కమ్యూనిస్టుపార్టీని అణచడానికి ఉపయోగపడుతుందనీ, ఇది చాలా శోచనీయమనీ ప్రకటించుచున్నారు.

సత్తెనపల్లి తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు

గుంటూరు, ఫిబ్రవరి 2

సత్తెనపల్లి తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులూ, జిల్లా కాంగ్రెసు కమిటీసభ్యులూ అయిన శ్రీ బి. సత్యనారాయణరెడ్డిగారిలా ప్రకటించుచున్నారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడీ నాపి, ప్రజాప్రభుత్వ నిర్మాణముకొరకు పోరాడుచున్న కాంగ్రెస్ మంత్రివర్గాలు. సోదర రాజకీయపార్టీపై జరుగు అరెస్టులు, వారంట్లు, సోదాలు చూస్తూ మిన్నకుండరాదు. మద్రాసు ప్రభుత్వం 23 జనవరినుండి అమలు జరుపుతున్న ఆర్డినెన్సు "రాష్ట్రంలో పోలీసు రాజ్యం"కు దోహదమిచ్చింది. సదరు ఆర్డినెన్సును వెంటనే మద్రాసు ప్రభుత్వం ఉపసంహరించుకొని, అరెస్టు కాబడినవారిని విడుదలచేసి, వారంట్లు రద్దుచేసి ప్రజా విశ్వాసాన్ని చూరగొందురని ఆశిస్తున్నాను.

గిడుగు సీతాపతిగారి హెచ్చరిక

బెజవాడ, ఫిబ్రవరి 4

సుప్రసిద్ధ ఆంధ్రభాషాపండితులు, గిడుగు సీతాపతిగారు (బి. ఏ. యల్. టి; డి. లిట్) క్రింది ప్రకటన చేస్తున్నారు :

ఇప్పుడు మన చెన్నపురి ప్రభుత్వంవారు అమలు జరుపుతూన్న ఆర్డినెన్సు చర్యలను గురించి వార్తాపత్రికలలో నేను చదివినదీన్నీ, ఈబెజవాడ ప్రాంతాలలో నేను విన్నదిన్నీ చూడగా ఘోరాతిఘోరములయిన పరిస్థితులు దేశంలో చెలరేగుతూవున్నట్లు తోచినది. కొంతకాలం యిట్టి ఘోరాలకు పాల్పడిన వారమే అని ఘోషించిన కాంగ్రెసునాయకుల పరిపాలనములో యిట్టి చర్యలు జరుగుట సంభవమా అని ఆశ్చర్యపడ్డాను. చెన్నపురి శాసనసభలో యీ ఆర్డినెన్సు రద్దుకావలెనన్న వాదనను ఖండించుటకుగాను అధికారవర్గము

(మిగతా 11 వ పేజీలో)

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు ఖండన

మద్రాసు, ఫిబ్రవరి 3

సుప్రసిద్ధ కథా రచయిత ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యవర్గసభ్యులు కొడవటిగంటి కుటుంబరావుగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు :

"మీ రచయితలకు రాజకీయాలతో ఏం పని?" అని పెద్దలు మమ్మల్ని అడుగుతారు. "సమాజానికి మీరే నోరు, మీరే బుర్ర. సంఘానికి ముందుండి ఈసంఘాన్ని చక్కగా నడిపించండి" అని మా శ్రేయోభిలాషులు ...

కొద్దిరోజులక్రితం ఏడెనిమిది స్థలాలలో దేశమంతటా కమ్యూనిస్టుల వేట ఆరంభమయింది. ...

'ఆనందవాణి' 'నవోదయ' పత్రికల సంపాదకీయాలు

'నవోదయ'

నిర్బంధవిధానాన్ని కాంగ్రెసువారు ఇదివరలో తీవ్రంగా నిరసించారు. ఆర్డినెన్సు పరిపాలనను ఖండించుకున్నారు.

వారంటులేని అరెస్టు, విచారణలేని నిర్బంధం, పత్రికలపైన ఆంక్ష, పౌరసత్వ హక్కుల నిరోధం, వీటన్నిటినీ నిరంకుశ ప్రభుత్వ చర్యలుగా ఖండించారు.

తిరిగి అదే నిర్బంధవిధానాన్ని, అదే ఆర్డినెన్సు ప్రయోగాన్ని, దానితో సంక్రమించే వివిధ నిషేధాలన్నింటినీ కాంగ్రెసు ప్రభుత్వం నేడమలు జరుపుతూవుంది.

కంచే చేను మేస్తే గతేమిటి? అధికారం ...

మైనప్పటికీ కార్మిక - కర్షక సమస్యలలో కాంగ్రెసు ముందుకు చొచ్చుకొని పోవడం లేదు. కాంగ్రెసువారి లోపాన్ని వెంటనే సవరించుకోవాలి. ప్రభుత్వంద్వారా కార్మిక వర్గాలకు సమకూరవలసిన సౌకర్యాలన్నిటినీ వెంటనే సాధించాలి. కార్మిక - కర్షకుల కష్టసుఖాలను కాంగ్రెసువాదులు పంచుకొని, వారికి అండగా నిలబడాలి. కాంగ్రెసువారే కార్మికుల ఆప్తులను మాట స్థాపించుకోవాలి. అట్టి ప్రజానురాగం పొందగలిగినంతవరకే కాంగ్రెసుకు దేశంలో తావుంటుంది. అదిలేనినాడు, నిర్బంధ శాసనాలు విరుపయోగమవటమే గాక, ప్రయోక్తల మెడలకు ఉరిత్రాళ్ళు గాక తప్పవు.

'ఆనందవాణి'

ఈ ఆర్డినెన్సు జాతీయోద్యమానికి సమ్మెటపెట్టు

మదరాసు అసెంబ్లీలో కామ్రేడ్ వెంకటేశ్వర్లు తీర్మానం

మద్రాసు శాసనసభ సమావేశంలో ఫిబ్రవరి మూడవ తేదీ కమ్యూనిస్టు సభ్యుడు కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఈ క్రింది తీర్మానాన్ని ప్రతిపాదించారు:

"మద్రాసు ఆర్డినెన్సుపై ఈ సభవారు తమ అసమ్మతిని తెలియజేస్తున్నారు. తక్షణమే ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలని, ఆ ఆర్డినెన్సు క్రింద అరెస్టయిన వారినందరిని విడుదల చేయవలెనని గవర్నరును కోరవలసిందని మంత్రివర్గాన్ని కోరుతున్నారు."

ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ కామ్రేడు పిల్లలమర్రి ఇలా ఉపన్యసించారు:

ప్రజాఉద్యమ విరుద్ధ శాసనమిది

"ఆర్డినెన్సును ప్రకటించారని విననప్పుడే నాకు మొట్టమొదట ఈ ఆర్డినెన్సును గవర్నర్ సొంత బాధ్యతతో చేశారని తోచింది. కాని మొన్న తన సలహాపైనే గవర్నర్ ఇలా చేశారని ప్రధాని చెప్పినమాటలతో నేను విభ్రాంతుడనయ్యాను. పూర్వం ఆర్డినెన్సు రాజ్యం క్రింద నానాబాధ లనుభవించినవారు, ఇతరులకు ఇలా పిపాసు చేస్తారని ఎవ్వరూ ఊహించలేరు. కాని గవర్నరు స్వంతబాధ్యతతో అమలు జరిపినప్పటికీ, లేక మంత్రుల సిఫార్సుతో చేసినప్పటికి ప్రజల పౌరస్వాతంత్ర్య హక్కులను రక్షించాలనే కోరిక కలవారందరు ఆర్డినెన్సును తప్పక వ్యతిరేకించాలి. ఈ ఆర్డినెన్సు జాతీయ వ్యతిరేకమైనది, కాంగ్రెసుకు వ్యతిరేకమైనది, ప్రజాఉద్యమాలన్నింటికి విరుద్ధమైనది.

"ఈరోజు దీనిని కమ్యూనిస్టులపై ఉపయోగించవచ్చు. కాని ప్రజా ఉద్యమాలన్నింటిపైన, ఆఖరుకు కాంగ్రెసు పైననే దీనిని ఉపయోగించే అవకాశం ఏర్పడవచ్చు. త్వరలోనే రాజ్యాంగ నిర్ణాయకసభ ప్రహసనం ముగిసిపోవచ్చు. కాంగ్రెసు పోరాటాన్ని నడపవచ్చు అలాంటి క్లిష్టపరిస్థితి దేశంలో ఏర్పడబోతున్నది. అప్పుడు స్వతంత్ర పోరాటాన్ని అణచేందుకు, తయారుచేసిన సామ్రాజ్యవాదుల కొత్త ఆయుధానిచ్చి వద్దు కాగలదు.

ప్రజలంటే ఎవరు? ఎవరికి 'రక్షణ'

"ఈ ఆర్డినెన్సు అమలుజరపడముతో దేశంలో నేదొక అపూర్వ పరిస్థితి ఏర్పడింది. ప్రజా ప్రభుత్వమే ప్రజా ఉద్యమాలను అణచివేస్తున్నది; వారంట్లు లేకుండా సోదాలు, అరెస్టులు, డిటెన్షన్లు చేయగల విపరీతాధికారాలను పోలీసుల చేతబెడుతున్నది. సర్వసామాన్యమైన కార్మిక సంఘ కార్యకలాపాలను రైతుసంఘ కార్యక్రమాన్ని నడుపుతున్నవారిని గూడ అరెస్టు చేస్తున్నారు. వారి ఇళ్ళను విచక్షణలేకుండా సోదాలు చేస్తున్నారు. చిన్న చిన్న బాలబాలికలనుకూడా జైళ్ళలో త్రోస్తున్నారు. ఈ కఠోర దర్యలన్నీ జరిగిపోయిన తర్వాత ఈ ఆర్డినెన్సును ప్రకటించారు. అందులో ఒక వారంలో శాసనసభ సమావేశం కానుండగా దీనిని అమలుజరపడం, ఇది శాసనసభకు అవమానకరమైన విషయం.

"ఈ కఠోర దర్యలను అవలంబించేందుకు ఏమి అవసర పరిస్థితి ఏర్పడిందో నాకు అర్థంకావడంలేదు. ప్రధాన మంత్రి ఈ ఆర్డినెన్సును సమర్థించేందుకు నానా కష్టపడ్డారు. వ్యక్తి స్వాతంత్ర్యం భంగమవుతున్నదని వ్యక్తుల ఆస్తుల రక్షణల ప్రమాద మేర్పడిందని ఆయన అన్నాడు. "ఎవరి హక్కులు, ఏ వ్యక్తులు ఎవరి ఆస్తులకు ప్రమాద మేర్పడింది" అని మాత్ర మేనేను ప్రధానిని ప్రశ్నిస్తున్నాను. పరిశ్రమలలోగాని, వ్యవసాయ క్షేత్రాలలోగాని, రైతుల, కార్మికుల హక్కులకు, ఆస్తులకు, ప్రాణాలకీ నేడు యజమానులు యెసరు పెడుతున్నారు.

కోర్టులో విచారణ జరపండి

"ఈ పరిస్థితులలో అవలంబించవలసిన సక్రమ విధానం ఆర్డినెన్సు ప్రయోగం కాదు; 144 సెక్షను, జామీను సెక్షన్లు మొదలైన నిర్బంధ శాసనాలను రద్దు చేయడం సక్రమమైన మార్గం. ఇప్పుడు అరెస్టు చేసిన వారిపై కోర్టులో కేసులుపెట్టి విచారణలు నడపండి. ఇలా విచారణ లేకనే నిర్బంధించడ మెందుకు? నేడు కాంగ్రెస్ మంత్రివర్గం అనుసరిస్తున్న పంథా ప్రజా విశ్వాసాన్నిగోల్పోతున్నది. ఈ నిర్బంధ చర్యలకు శాసనసభలో కాంగ్రెస్‌పార్టీ ఆమోదం కూడా లేదని నాకు నమ్మక మేర్పడింది. మంత్రివర్గంపై అసంతృప్తిజ్వాల ప్రజలలో చెలరేగుతున్నది. ఈ ఆర్డినెన్సు దానిలో ఆజ్యం పోసినది. కాబట్టి దీనిని ఉపసంహరించుకొమ్మని కోరుతున్నాను.

దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలి

ఖైదీలను విడుదలచేయాలి

జమీందారుల దౌర్జన్యాలు

"ప్రధాని కమ్యూనిస్టులపై క్రూరత్వం వహించాడు. వారిచ్చిన సహకారాన్ని ఎన్నితూపులో నిరాకరించారు. కొన్నిప్రాంతాలలో కమ్యూనిస్టులు "భూదగ్ధ విధానాన్ని" అమలు జరుపుతున్నారని, జూనీలకు, దోపిడీలకు కారణమయ్యారని ప్రధాని దూషించారు. అది నిజం కాకపోవడమే కాక, కోయంబత్తూరులో ఒక కమ్యూనిస్టును ఖూనీ చేశారు. మరి మధురలోదురదృష్టవశాత్తు ఒక కార్మికుడు మరణించగా మూడు మండికిపైగా కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. మిరాసిదారులు, వారి సేవకులు తంజావూరు జిల్లాలో కమ్యూనిస్టులపై అనేక యత్నందులు తెచ్చిపెడుతున్నారు. భూస్వాములు, జమీందారులు, కౌలుదారులను భూములనుండి తరిమివేస్తూ, దానిపై జరిగే పరిణామాలకు కమ్యూనిస్టులను నిందిస్తున్నారు. భూములు బీడుపడినాయంటే, వానిని సాగుచేయ నివ్వని మిరాశీదారులే నిందార్హులుకాని, కమ్యూనిస్టులుకారు. తంజావూరులోని సారవంతమైన భూములు బైదాలు కావడానికి భూస్వాములే బాధ్యులు.

"ప్రజారక్షణ" అనడం సరికాదు

"ఈ ఆర్డినెన్సును ప్రజారక్షణ శాసనమనడం సరికాదు. ప్రజారక్షణ అనిదేదో ప్రజలకు పేరైన అద్వైత పదార్థముకాదు. కార్మిక కర్షకుల యోగక్షేమాలను వదలివేసి ప్రజారక్షణ అనడంలో అర్థంలేదు. అలాగే "ప్రజారక్షణ" అనే పదాన్ని సామ్రాజ్యవాద ప్రభుత్వం తమ సంరక్షణ అనే అర్థంలో ఉపయోగించారంటే నేనర్థం చేసుకోగలను. ఆ ప్రభుత్వానికి పరమావధి సామ్రాజ్యవాద రక్షణేకదా.

"కాంగ్రెసూ, మహాత్మాగాంధీ ఆ సామ్రాజ్యవాద ప్రభుత్వాల రాజ్యములో అశాంతి ఆందోళనను లేవదీయలేదా? వానిని నేనుఖండించడంలేదు. ఆఅశాంతి పరమార్థం సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించడమే గనక వానికి నేను స్వాగత మిస్తున్నాను.

ఇప్పటి అశాంతి, ఆందోళన ప్రభుత్వంలోవున్న కాంగ్రెస్‌కు వ్యతిరేకం కాదని, కాంగ్రెసు ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రయత్నంగాని కుట్రగాని ఇందులో ఏమాత్రం లేదని నేను స్పష్ట పరుస్తున్నాను.

అశాంతి కారణాలు తొలగించాలి

"మంత్రివర్గంనేడు తప్పుదారిన బడిపోతున్నది. ఆర్థిక అశాంతి సూచనలను మాత్రంచూస్తూ వానిమూలకారణాలను కనిపెట్టలేక పోతున్నది. ఇలాంటి ఆందోళనలు ఎందుకు ఏర్పడుతున్నాయో ఆలోచించాలిగాని, అందుకు మూలం కమ్యూనిస్టులు కారకులంటూ ఆరోపణలు చెయ్యడంలో ప్రయోజనం శూన్యం. నేడున్న అసంతృప్తి, అధ్వాన్న పరిస్థితులలో, అశాంతి వాతావరణంగా ప్రజలు తృప్తిచెంది ఉండాలను కోవడం ఎలా సాధ్యమవుతుంది.

"ఎక్కడైనా రే కమ్యూనిస్టులు నోటీసివ్వకుండాకాని, చట్ట విరుద్ధంగా కాని సమ్మె చేశారా? ఎక్కడైనాసరే చట్టప్రకారంఏర్పడిన మధ్యవర్తి తీర్పును నిరాకరించారా? ఇందుకు ఒక్కచోట ఉదాహరణ చూపమని ప్రధాన మంత్రిని సవాలు చేస్తున్నాను.

చట్టధిక్కారణం చేస్తున్నది పోలీసులే

"వారంట్లు లేకుండా అరెస్టులు చేస్తూ, సోదాలుచేస్తూ చట్టధిక్కారణం చేస్తున్నది పోలీసులేకాని కమ్యూనిస్టులు కారు. పోలీసు ఉద్యోగులు ఎప్పుడు ఏ సమ్మె వచ్చినా 144 సెక్షన్ అమలు జరుపుతున్నారు. కడకు సమ్మెను అపు చేయడానికూడా కార్మికులను సమావేశం కాకుండా అటకాయిస్తున్నారు.

కార్మికుల వాంఛను రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు బలపరచాడు

"ఏలూరులో లోళ్ళ కార్మికుల సమ్మె జరిగింది. ఈ సమ్మె కమ్యూనిస్టుల ఆందోళనవల్లరాదు. తగిన కనీస వసతులనుగూడ కల్పింప నిరాకరించిన యజమానులే ఈసమ్మెకు కారకులయ్యారు. ఇక కోయంబత్తూరు సమ్మె సంగతి. అక్కడ మిల్లుయజమానులు బ్రహ్మాండమైనలాభాలు సంపాదించారు. కార్మికులు బోనసులు కావాలని కోరడం న్యాయమైనది. తమిళనాడు కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు, హృదయపూర్వకంగా యీ కార్మికవాంఛను బలపరచాడు; అవసరమైతే సమ్మెను నడపడానికికూడా ఆయన అంగీకరించాడు. మధురలో జరుగుతున్న వ్యవహారాలకు కమ్యూనిస్టులు బాధ్యులుకారు. తగాదాలు రెచ్చగొట్టేందుకు మిల్లు యజమానులే గూండాలను నియమిస్తున్నారు.

ప్రజలు తమకు న్యాయం జరగాలని కోరుతున్నారు

"దేశమంతటా తుపానులా అశాంతి చెలరేగింది; ప్రజలు తమ దుర్భరస్థితిని అనుభవించలేక పోతున్నారు. తమకు జీవిత ప్రమాణానికి తగిన వేతనాలు కావాలనుకున్నారు. ప్రజలు చైతన్యవంతులయ్యారు. ప్రభుత్వం ఏర్పరచిన జీతాలకమిటీ బంట్రోతులకు ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులకు న్యాయము కలిగించలేదు. ఈ కార్మికులు సమ్మెచేసినట్టయితే, దానిబాధ్యత జీతాలకమిటీదా? లేక కమ్యూనిస్టులదా? ప్రజలు వాంఛిస్తున్నది తమకు న్యాయం కలగాలని మాత్రమే. కార్మికులు కోరుతున్నది తమకు న్యాయం కలుగజెయ్యమని మాత్రమే. కాంగ్రెసుమంత్రులు తమకు న్యాయం కలగజేస్తారని వారు ఆశిస్తున్నారు. తామెవరినుండి అధికారాన్ని సంక్రమింప జేసుకున్నారో అలాంటి ప్రజలవాంఛలను నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వ కర్తవ్యం.

"నేడు ప్రభుత్వం కేవలం సామ్రాజ్యవాద ప్రభుత్వ విధానాన్నే అనుసరిస్తున్నది. కనీస జీతాలను నిర్ణయిస్తూ ఒక శాసనం చెయ్యండి. కార్మికులను న్యాయంగా చూడమని యజమానులను ఒప్పించండి. అప్పుడు కార్మికులెంత సంతృప్తి పడతారో ప్రభుత్వానికి గ్రాహ్యం కాగలదు. అప్పుడు వుత్పత్తి ఇబ్బడికాగలదు. పరిశ్రమలన్నీ సమృద్ధిగా పురోగమించగలవు.

సమ్మె చేయడం దోషమా?

"సర్వ వ్యాపిత సమ్మె జరుగబోతున్నదని ప్రధాని చెప్పాడు. సర్వవ్యాపిత సమ్మె దోషమా? జాతీయ నాయకులను సామ్రాజ్యవాద ప్రభుత్వం అరెస్టు చేసినప్పుడు, విచారణ లేకుండా వారిని నిర్బంధించినప్పుడు విద్యార్థులు, కార్మికులు సమ్మె చేయలేదా? ఇంగ్లాండులో నోటీసు కూడ ఇవ్వకనే సమ్మెలు జరుగుతుండడంలేదా? యూనియన్‌లో లేని కార్మికుని పనిలో చేర్చుకున్నారని ఇంగ్లాండులో రైల్వే కార్మికులు సమ్మె చేశారు. కాని ఈదేశంలో ప్రతి సమ్మెలోను కోరుతున్నది జీవితసౌకర్యాలను బాగుపరచమని మాత్రమే.

"కార్మిక ఉద్యమాన్ని మంత్రి గిరిగారు నడుపుతున్నప్పుడు ఏ పద్ధతుల నవలంబించాడో, వాటినే కమ్యూనిస్టులు అవలంబిస్తున్నారు. దొంగ జాబీలతో అసలు కార్మికుల [illegible] తున్న ధనిక వర్గాన్ని బలపరచడం ప్రధాని ఉద్దేశమా? మిల్లులను యజమానులు మూసివేసినప్పుడు (లాకౌట్) వారిపై ప్రభుత్వం ఏ విధమైన చర్యగాని తీసుకున్నదా?

ఉత్పత్తిని కార్మికులు ఆటంకపరచడం లేదు

"ఉత్పత్తిని కొనసాగకుండా చేస్తున్నది ఎవరు? ఈ ప్రశ్నకు బోనులో నిలబడి యజమానులు సమాధానమివ్వగలరా? ఉత్పత్తిలో ఏమాత్రం కొరత ఏర్పడినా అది యజమానులు అవలంబించిన ఎత్తులమూలంగానేనని ప్రధానికి నేను దృఢంగా చెబుతున్నాను. ఆర్డినెన్సులతో సమ్మెల నాపలేమని ఇప్పటికైనా ప్రభుత్వం గ్రహించాలి. ప్రభుత్వం నుండి ప్రజలు వాంఛిస్తున్నది తుపాకి గుండ్లు, పోలీసుజులుం కావు. అర్ధాకలితో మాడుతున్న కార్మికుల వాంఛలను మంత్రివర్గం పూర్తి చేయగలదని వారాశిస్తున్నారు. సర్వ వ్యాపితసమ్మెవల్ల "ప్రజలు" నష్టపడతారు అని ప్రధానిగారన్నారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు మినహా ఇక "ప్రజలం"టే ఎవరు అని నే నడుగుతున్నాను. ప్రజలంటే కేవలం దొంగ వ్యాపారులు, ధనకులూ మాత్రమేనా? కార్మిక, కర్షకుల పక్షంగా ఈవిధానాన్ని వదలివేయమని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకంటె సుముఖమైన విధాన మవలంబించమని కోరుతున్నాను.

పోలీసుల రిపోర్టులనా నమ్మవలసింది

"పత్రికాధిపతిగాను, కాంగ్రెసు నాయకుడిగాను తన కెంతో అనుభవముండికూడ, ప్రధాని పోలీసు రిపోర్టులను విశ్వసిస్తున్నందుకు నేను విచారపడుతున్నాను. మలబారులో జరిగిన కొన్ని ఘటనలగూర్చి పోలీసుల దురంతాలను విచారణ చెయ్యవలసిందిగా కమ్యూనిస్టులేకాక, ఇతరులు ముస్లింలీగువారుకూడ కోరారు. అక్కడ రెవిన్యూమంత్రి ఉండగా ఆయన రాయబారులను కూడ నిరాకరించాడు. ఉద్యోగులు నడిపే విచారణను కాదు మేము కోరుతున్నది. నిష్పాక్షికమైన విచారణ జరపండి. అందరూ తమతమ అభిప్రాయాలను ప్రజలముందు పెట్టనివ్వండి.

రైతుకాంగ్రెస్ కమిటీ నివేదిక

"మన్నారుగుడిలోను, ఆంధ్రదేశంలోని జమీందారీ ప్రాంతాలలోను జరిగిన ఘటనలకు కమ్యూనిస్టులు బాధ్యులుకారు. ప్రజల్లో భీతావహం కల్పించాలని, జమీందారులు, మిరాశీదారులు గూండాలను ఉసికొల్పడం మూలంగానే తగాదాలు వచ్చాయి. ఈ విషయంలో ప్రధానికి అంకిత కిసాన్‌కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు ఒక నివేదికను సమర్పించాడు. సాగుచేస్తున్న రైతులకు భూములపై హక్కున్నదని ప్రకాశం కమిటీ గుర్తించడం మూలంగా జమీందారులు గూండాల, పోలీసుల సాయంతీసుకొని రైతులను భూములనుండి ఎలా తొలగిస్తున్నారో ఆ నివేదికలో స్పష్టంగా ఉన్నది.

"తంజావూరు మిరాశీదారులు నిరాంభూములను బీడు పెట్టినట్లే ఆంధ్ర

(మిగతా 11 వ పేజీలో)

కానూరు లంకలగూర్చి ప్రధాని ప్రకటన

ఐదువందల కుటుంబాలకు అన్యాయం చేస్తుంది

కానూరు లంక కౌలుదార్ల సమాధానం

పరిపెల్లి వెంకట నర్సరాజు, దేవరకొండ సుబ్బారావు గారలు (కానూరు లంక కౌలుదార్ల సంఘ అధ్యక్ష కార్యదర్శులు) ఈక్రింది విధంగా ప్రకటించుచున్నారు.

పశ్చిమ గో॥ జిల్లాలో కమ్యూనిస్టులు గోదావరి లంకభూముల్ని దురాక్రమణ చేశారని ప్రధాని ప్రకాశంగారు అసెంబ్లీలో చేసిన ప్రకటన పత్రికలలో చదివిన కానూరులంక రైతాంగం నివ్వెరపోయింది. జమీందార్లయొక్క, లంచగొండులయిన పోలీసు ఉద్యోగుల యొక్క తప్పుడు రిపోర్టు నాధారంచేసుకొని ప్రకాశంగారీవిధంగా ప్రకటించి ఐదువందల రైతుకుటుంబాలకు అన్యాయముచేశారు.

కానూరు లంక రైతాంగంపై కొవ్వూరు, తణుకు, ఏలూరు, కోర్టులలో కేసులు నడుస్తున్నాయి. ప్రధాని ప్రకటన రైతాంగానికి 'ద్రోహం', జమీందారుకు లాభం కల్గచేస్తుంది.

దోపిడీ చరిత్ర

కానూర్లంక వాస్తవపరిస్థితులేమిటి? మేకా అప్పారావు వంశీయులయిన శనివారపేట, ఉయ్యూరు, మీర్జాపురం, ఫలమర్రు జమీందార్లకు గోదావరి ఆనకట్ట దిగువను ముద్దార్లంక, వడ్లవాని లంక, చిగుర్లంక, ఉత్తర్లంక, కాలంక, పురుషోత్తంపల్లి, పందలపర్రు, జీడిగుంట, పెండ్యాల, కానూరు వగయిరా లంకలున్నాయి. ఈలంకలు ఏర్పడినది లగాయతు ఈప్రాంతపు రైతాంగంవాటిని సేద్యంచేస్తూయుండెడివారు. ఆనకట్టకు దిగువనుండుటవల్ల ఈలంకలు 1860 నుండి పెరుగుతూవచ్చాయి. పెరుగుతూయున్న యావత్తు భూమినీ జమీందార్లు ఆక్రమించుకొనేవారు. విపరీతమయిన శిస్తులు కట్టి రైతాంగాన్ని దోపిడీచేయుటవల్ల అనేకమంది రైతులు తమ తమ ఆస్తులు పోగొట్టుకున్నారు. 1908 లో ఎస్టేటులయ్యాంరు. అక్టువచ్చిన తరవాత 1911 లో రైతాంగం తమహక్కులకై జమీందార్లతో మొదటిసారిగా పోరాటం సాగించారు. జమీందార్లు రైతులఇండ్లను కుప్పలను దోయించారు. రౌడీలచేత రైతుల తలలు పగుల గొట్టించారు. అమాయకులైన రైతాంగం దీర్ఘకాల పోరాటాలవల్ల, జమీందార్లు పెట్టిన చీలికలవల్ల దెబ్బతిని ఆస్తులుకోల్పోయారు. దానితో జమీందార్లు నేటివరకూ రైతాంగాన్ని ఏదో విధంగా పీల్చి పిప్పి చేస్తూనేవున్నారు.

బినామీ పట్టాలు

1937 లో కాంగ్రెసు మంత్రివర్గం జమీందారీ బిల్లు తెస్తామని ప్రకటించుటతో జమీందార్లు బినామీపట్టాలు సృష్టించడం ఆరంభించారు. నజరానాల పేరుతో అమ్మకాలు సాగించారు. అంతకు పూర్వమే తుని వగైరా ఎస్టేట్లకు తనఖాపెట్టినవాటిని భార్యలపేర, కూతుంద్ర పేర, కోడండ్రపేర పట్టాలు క్రియాదు చెయ్యడమేగాక, భార్యదికాదని భర్తో, భర్తదికాదని భార్యో, కొడుకుదికాదని కూతురో, కూతురుదికాదని కోడలూ, వారూ వీరూ కాక జమీందార్ల ఉంపుడు [illegible] పొందిన రైతులకు నోటీసులు, ఇంజక్షన్ ఆర్డరులు యివ్వటం ఆరంభించారు. నేటికీ ఈబాపతుకేసులు కోర్టులో జరుగుతూనే ఉన్నాయి.

ఉదాహరణకు: తుని ఎస్టేటువారికి తనఖాపెట్టిన ముద్దార్లంక, చిగుర్లంక, వడ్లువానిలంక వగైరా లంకలను (శనివారపేట) పార్థసారథి అప్పారావుగారు భార్యగారికి పట్టాఇచ్చారు. ఆమె రాజనాల గోపాలరావు జమీందారుకు క్రియ పర్చింది. గోపాలరావు జమీందారుగారు అందులోనున్న రైతులపై విరుదు రౌడీలచే తలలు పగులగొట్టించాడు. కాని విఘ్నేశ్వరం రైతులు ధైర్యంగా నిలబడ్డారు. తుని ఎస్టేటువారు, గోపాలరావు జమీందారు తమకు శిస్తు ఇవ్వాలంటే తమకు ఇవ్వాలని రైతుల్ని పీడించడం, కోర్టుకి ఎక్కించడం జరిగింది. తిరిగి గోపాలరావు జమీందారు యితర రైతులకు అమ్మజూపినందువల్ల, రైతులలో రైతులు తలలు పగులగొట్టుకున్నారు. ఇంకా ఈ తగాదా కోర్టులోనే ఉంది.

రెండేసిసార్లు ముడుపు

పెండ్యాల లంకను రు 10525 లకు తీసుకొని, 1941 లో జమీందారు పట్టా ఇచ్చాడు. మీర్జాపురం భార్యగారు ఆ భూమి తనదనీ రైతుల్ని తొలగమనీ నోటీసు ఇచ్చింది. జమీందార్లతో పోరాడలేక తిరిగి మీర్జాపురం రాజా భార్యగారికి రు 11,500లు ఇచ్చి రైతులు పట్టాలు పొందారు.

మీర్జాపురం కుమారరాజా రు 2400 గత సంవత్సరం, రు 2600 లు యీ సంవత్సరం శిస్తుకట్టి (ఆరు ఎకరాలకు) రైతులకిచ్చాడు. ముందుగానే రైతులు డబ్బు ఇచ్చి రశీదు పొందారు. కాని, కుమారరాజాగారి భార్య 1946 అక్టోబరు రైతులకు భూముల్లోంచి తొలగమని నోటీసు ఇచ్చింది. 144 సెక్షను పెట్టిస్తానని బెదరించారు. నోటీసులో కమ్యూనిస్టులు రైతులపక్షాన నిలబడి ప్రతిఘటించారు. ఈ సంఘటనవల్ల ఎవరు దురాక్రమణదార్లో ఆలోచించిన వారికి బోధపడుతుంది.

ప్రస్తుత పోరాటం

కానూరులంక పూర్వం 70 ఎకరాలు 1945 కి 373 ఎకరాలుగా పెరిగింది. ఈ లంకను అనుకొనియున్న పెండ్యాల, కానూరు అగ్రహారం, కానూరు గ్రామాల రైతులు లంక ఏర్పడింది లగాయతు సేద్యం చేస్తున్నారు. ఇది ఈ గ్రామాల రైతులకు, పశువులకూ జీవనాధారమైనది. గతసంవత్సరం జూలైలో లంకలో పండిన పంటలో రెండున్నర వంతులు జమీందారుకు చెల్లింది. ఒకవంతు రైతు లనుభవించు షరతుపై మూడు సంవత్సరములు రైతులు కౌలుపొందారు. కాని జమీందారీ విధానపు రద్దుచట్టం వస్తుందనీ, కౌలుదార్ల రక్షణచట్టం రావటము చూసిన జమీందారు రైతులను భూమినుండి తొలగించు ఉద్దేశముతో తనక్రింద పాలేర్లుగావున్నట్లు రైతులను వ్రాసి ఇవ్వమన్నాడు. రైతులు నిరాకరించారు. జమీందారు పోలీసు అధి[illegible]

144 సె॥ సెక్యూరిటీకేసులు పెట్టించాడు. తప్పుడు రిపోర్టులుపంపి రిజర్వుదళాన్ని దించాడు.

అభేద్యమైన ఐక్యత

ఈ దురాగతాలు చూసిన రైతాంగం యావత్తు ఎస్టేటు ఉద్యోగులకూ, రిజర్వుదళానికీ మంచినీళ్ళయినా ఎవ్వరూ ఇవ్వలేదు. వంటచేసుకొనుటకు స్థలం ఇవ్వలేదు. కిరాణావరుకులు సహితము వర్తకులు అమ్మలేదు. ఈ ఐక్యతను చూసిన ఎస్టేటువారు పోలీసువారు వెనక్కి పొయ్యారు. రైతులు దుక్కిదున్ని లంకను సేద్యంచేశారు. నర్సాపురం కలెక్టరుగారు స్వయంగావచ్చి చూసి సె॥ 145 ను ప్రయోగించారు. ఈ రైతుపోరాటాల్లో కమ్యూనిస్టులు రైతులకండగా నిలబడ్డారు. ఇది దురాక్రమణా? దౌర్జన్యమా? కొవ్వూరుతాలూకా కాంగ్రెసుకమిటీవారు విచారించి రైతులదే న్యాయమని తీర్పిచ్చారు. 144 సె॥ పెట్టబడిన తరువాత (1946 అక్టోబర్లో) రాయబారం వెళ్లి ప్రధాన మంత్రికీ, రెవిన్యూ మంత్రికీ ఈ విషయం తెలియపర్చబడింది. రెవెన్యూమంత్రి రైతులను భూములనుండి తొలగవద్దని సలహాయిచ్చారు. ప్రతి విషయం ప్రధానికి తదితర అధికార్లకూ రైతులు అనేకసార్లు తెలియపరచుకొన్నారు.

పై విధంగా జరిగిన యదార్థ పరిస్థితులు గమనించకుండా ప్రకాశంగారు దురాక్రమణ చేశారన్నారు. ఇంతకంటె అన్యాయంఉండబోదు. రైతుసేవకులను వేటాడటానికి ఈ నాడు మంత్రివర్గం పూనుకొన్నది. జమీందార్లను, దొంగవ్యాపారులను, లంచగొండులను శిక్షిస్తే చూదామని ప్రజానీకం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తోంది. ప్రజామంత్రులు ప్రజాద్రోహులకు రక్షణఇచ్చి ప్రజాసేవకులను శిక్షించదగినవని.

జమీందార్ల దురంతాలే పోరాటాలకు కారణం

కరంతుగా రంగీకరించిన విషయం ప్రకాశంగారు కాదంటున్నారు

ఆర్డినెన్సుతో రైతుసేవకుల నణచడం న్యాయంకాదు

ప్రకాశంగారు 30—1—47 వ తేదీన ఆర్డినెన్సు మీద మద్రాసు అసెంబ్లీలో మాట్లాడుతూ రైతుసంఘాల పేరుతో దౌర్జన్యంగా జమీందార్ల, మిరాశీదార్ల భూములు లాక్కుంటున్నారని జమీందార్లను, మిరాశీదార్లను (కృష్ణాజిల్లాలో ఈనాందార్లే దక్షిణాదిన మిరాశీదార్లు) బలపర్చారు. ఇదేకాదు, ప్రకాశంగారు ఆర్డినెన్సు సమర్థనకు చూపిన వుదాహరణలనే కరంతుగారు 31—1—47 న జమీందారీ విధానంమీద మాట్లాడుతూ యిచ్చిన ఉపన్యాసం ఖండించుతుంది. ఈ పరస్పరవిరుద్ధాలకు కారణం ఏమిటి? వాస్తవికపరిస్థితులపై ఆధారపడక ప్రకాశంగారు రైతులపైన, కమ్యూనిస్టులపైన ఆరోపణలు గావించారు. ఈ ఆరోపణలు జమీందారుల దుర్మార్గాలకు మద్దతు నిస్తున్నవి.

ప్రకాశంగారి ఆరోపణలు

"ప్రజల ఆస్తి హక్కులను గౌరవించని ముఠాలు రామనాడు జిల్లాలో విశేషంగాబయలుదేరిపొలాలస్వంతదారులను తమ పొలాలను బాగుచేయనీయకుండా ఆటంకపర్చడం, పండిన పంటలను ధ్వంసంచేయడం మున్నగు అత్యాచారాలు సంభవించాయి .... ఇదే విధంగా తంజావూరు, మాయవరం, మన్నారుగుడెం మున్నగు చోట్లగూడా సంభవించాయి.......... మంత్రులు కరంత్, రాఘవమీనన్, భాష్యంగారలు అనుమర్లపూడి వెంకట సీతారామారావు స్వయంగా అచ్చటి స్థితిగతులు చూచి వచ్చి ప్రభుత్వానికి నివేదించిన తర్వాతనే.... తంజావూరు జిల్లాలో, తమిళనాడులో కిసానులను లేవనెత్తి మిరాసీదారుల పొలాలను, పంటలను తీసుకోవడంప్రారంభించిరి. విశాఖజిల్లాలో మందసా, టెక్కలి ఎస్టేటులందు పన్నుల నిరాకరణోద్యమం ప్రారంభించిరి....."

(31-1-47 ఆంధ్రపత్రిక)

కరంతుగారి వివరణ

ఎక్కడ ప్రధానిగారు స్వయంగా చూచిచెప్పారని నీలాపనిందలను కల్పించారో, ఆ ప్రదేశాలలో విషయాలను, అక్కడి తగాదాలను, ఎవరు దుర్మార్గముగా సంచరించారో, సంచరింపనున్నారో "కరంతు"గారు జమీందారీ బిల్లును కౌన్సిల్లో ప్రవేశపెడుతూ చెప్పినవి చూడండి:

"నెల్లూరు, చిత్తూరు, రామనాడు, సేలం, మున్నగు జిల్లాలలో.... యీ విషయాలు నేను స్వయంగాగుర్తించాను. ఈ ప్రాంతాలలో జమీందారులకు, రైతులకు మధ్య "యుద్ధం" జరుగుచున్నది. వీటిలో రైతులస్థితి మిక్కిలి శోచనీయముగావుంది. అక్కడి శిస్తులు విపరీతముగా పెరిగిపోయివున్నాయి. అనేక ప్రదేశాలలో చెరువుగట్లు తెగగొట్టబడినవి. అలాచేస్తే మున్ముందు చెర్వుగట్ల క్రింది భూములను చెరువుల మధ్య భూములను వేలం వేయవచ్చుననే జమీందారుల వూహ.... మిరప, అరటి తోటలు వేసుకుంటే జమీందార్లు పన్నులను అనేకరెట్లు హెచ్చిస్తున్నారు. ఈ పద్ధతి చాలా ఘోరంగావుంది.... రామనాడు, చిత్తూరుల్లో మంచి అడవులు వున్నవి. .... అవి నరికివేయబడుతున్నవి. ఈ విషయాన్ని నేను స్వయముగా చూచాను. చెర్వులుగా వుండవలసినవాటిని గూడా దుర్వినియోగం చేస్తున్నారు. ఒకచోట రైతులు రెండవపంట పండించదలచారు. వారికి నీరుకావాలి. కాని జమీందారులు చెర్వు భూములను వేలంవేయడంకోసం నీరుపెట్టలేదు...."

(2-2-47 ఆంధ్రప్రభ)

దీనివల్ల స్పష్టమయేది ఏమిటి? ఈ రైతు పోరాటాలు జమీందారులు తరతరాలుగా పెట్టుతున్న బాధలనుండి తమ న్యాయమైన హక్కులకొరకు జరుపుతున్నవి కాని, ఎవరో రెచ్చగొడితేవచ్చినవికావు. సామాన్య ప్రజల ఆస్తి ప్రాణాలకు భంగకరంగా ఎవరు వర్తించినారో వేరే చెప్పనక్కరలేదు. పైగా చెరువులు నాశనం చేయటం, అడవులను నాశనము చేయడం, పంటకు నీరు లేకుండా చేయటం స్వయంగా కరంతుగారు చూచాను అంటున్నారు. అక్కడనే కరంతుగారు మొదలైన మంత్రులు చూచి చెప్పినందున ఆర్డినెన్సు అవసరమంటారు ప్రకాశంగారు.

కృష్ణా జిల్లాలో

ఇక కృష్ణాజిల్లాలో సంఘటనలు చూద్దాం. కాంగ్రెసు మంత్రివర్గం కౌలుదార్ల రక్షణ చట్టం, అటవీరక్షణ చట్టం ప్యాసుచేశారు. ఈ చట్టాలరాకపూర్వమే జమీందారులు సాముదాయక భూములు, అడవులు అన్యాక్రాంతం చేయటం, రైతులు తరతరాలుగా సాగుచేసే భూములనుండి తొలగించుట ప్రారంభించారు. కాంగ్రెసు ప్రభుత్వంలో మనకు రక్షణ కలుగుతుందని ఉవ్విళ్ళూరుతూ రైతులు ఎదురుచూచారు. జమీందారులు పోలీసుబలంతో భూములనుండి వెళ్ళగొట్టడం ప్రారంభించారు. చల్లపల్లి ఎస్టేటులోని పోతార్లంక, కిష్కింధపాలెం, గాజులలంక, జువ్వలపాలెం, ఆముదాలలంక, తిప్పలకట్ట, నిమ్మగడ్డ మొదలైనచోట్ల జమీందారీ అక్రమాలను రైతులందరూ ఏకీభవించి ఎదుర్కొన్నారు. జమీందారు కాంగ్రెసు - కమ్యూనిస్టు తగవుగా చిత్రింప జూచాడు. కాని పాచిక పారలేదు. జమీందారు, రైతుల మధ్యనే ఈనాటివరకూ పోరాటం సాగుతూవుంది. ఈ విషయంలో ప్రకాశంగారి దగ్గరకు రెండుమూడు పర్యాయాలు రైతులు రాయబారం వెళ్ళారు. గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, కొడాలి ఆంజనేయులు గారలవంటి కాంగ్రెసువాదులు కూడా రాయబారాలలో సాయపడ్డారు. జమీందారుకు పూర్తిమద్దతును జిల్లాధికారులు ఇవ్వడం, రైతులోకం తెలుసుకుంది. దాదాపు 100 మందిమీద బైండోవరు కేసులు, వారంట్లు అర్డరులుఇచ్చింది. అయితే రక్షణ చల్లపల్లి రాజాకు, శిక్షలు లంకల రైతులకు!

నూజివీడు తాలూకా బొమ్మలూరులో యిప్పటికి రెండు పర్యాయములు కోర్టు డిక్రీలద్వారా హక్కుపొందిన ధాన్యపు శిస్తురద్దుచేసి డబ్బులోకి మార్చబడింది. అక్కడ మొఖాసాదారులు బహిరంగంగా కుప్పలు దోయించారు. సర్కిలు ఇన్స్పెక్టరు మొఖాసాదారు దగ్గరకు విందు లారగించి, రైతులమీద స్వారిచేశాడు. కొండపర్వలో సబుకలెక్టరు డిస్ట్రిక్టు మునసబుకోర్టు తీర్పులకు విరుద్ధంగా అడవిని అన్యాక్రాంతంచేసి రైతులకు పట్టాలివ్వకుండా క్రిమినల్ కేసులు పెట్టి హింసించుచున్నారు. ఇక్కడ రైతు సంఘం రైతులకండగా నిలిచి పనిచేస్తున్నది. తుమ్మగూడెం, చాత్రాయి, చిత్తలూరు, మొఖాసాల రైతులకు రైతు సంఘాలకువున్న సంబంధం రైతులోకం ఎరుగనిదికాదు. అక్కడ పనిచేస్తున్న రైతుసేవకులపైన క్రిమినలు కేసులు పెట్టి హింసించేది. ప్రజలను కమ్యూనిస్టులు హింసించి పంటను దగ్ధం చేస్తేనే కాబోలు పాపం! ఎరుకోపాడులో తరతరాలనుంచి కాపురంవున్న మాదిగలను కోర్టులలో యింజక్షను, 144 లు పోరిపోయికూడా రైతువర్కర్లను కేసులలో తిప్పటం ఈసమస్యలు యీనాటివికావు. 1937 నుండీవున్నవి. సుప్రసిద్ధకాంగ్రెసువాదులందరూ యిందులో లోగడనుంచి పాల్గొని పనిచేసినవే. కాని కాలమార్పులో ప్రధానిగారి దృష్టిలో జమీందారులు ప్రజలు, రైతులు కూలీలు కమ్యూనిస్టులైనందున ఆర్డినెన్సు అవసరం వచ్చింది.

మిరాశీదార్లుకూడా అగ్రహారీకుల తరగతివారే

దక్షిణాది మిరాసీదార్లే యిక్కడి అగ్రహారీకులు. వీరి విషయంలో తంజావూరు తీర్పేగదా యీ రైతులకు గతి. వీరికి లోగడ ప్రకాశంగారి రిపోర్టు ప్రకారము పట్టాగతులులేవు. కాని కరంతుగారి బిల్లులో వీరి విషయం స్పష్టంగా వుదహరించలేదు. పైగా (5—2—47 ఆంధ్రప్రభ) కరంతుగారు మద్రాసు శాస

(మిగతా [illegible] వ పేజీలో)

బడిపంతుళ్ల గోడు ఆలకించరా?

పూర్వప్రభుత్వపు పంథాలోనే మన మంత్రివర్గం నడవడం మంచిదికాదు

బ్రిటిషుసామ్రాజ్యవాదులు ప్రజాసామాన్యాన్నంతను విద్యావంతులుగా చేయుటకి ఎన్నడూ ప్రయత్నించలేదు. ఏవేవో కుంటిసాకులు చూపెడుతూ విద్యావ్యాప్తిని అరికడుతూనే వచ్చింది. సామ్రాజ్యవాదులు అవలంబించిన ధోరణి ఫలితంగా నేడు మనదేశంలో విరక్షరాస్యుల సంఖ్య ఎక్కువగా ఉంది. దాదాపు నూటికి 90 మంది వరకు విద్యాగంధంలేక అజ్ఞానంలో మునిగివున్నారు.

విద్యావ్యాప్తిని అరికట్టడంలో ఉపాధ్యాయ వృత్తిని నిరుత్సాహపరచడము ఒకటి. ఉపాధ్యాయుల్లోనే చీలికలు కలుగజేయడం రెండవది. ఉపాధ్యాయ వృత్తికి అర్హత సంపాదించడానికి మిగిలిన ప్రభుత్వోద్యోగులతో సరిసమానమైన విద్యపూర్తిచేయాలి. ఆపైన ఒకటి రెండు సంవత్సరాలు ట్రైనింగు కావాలి. ఇంత పూర్తిచేస్తే వీరి జీతాలు కనీసం మిగిలిన ప్రభుత్వోద్యోగుల జీతాలతో సరిసమానంగా ఈయడంలేదు సరిగదా భుక్తికి సరిపడని జీతాలు, పైగా అధికారుల అదమాయింపులు. ఈవిధంగా ఉపాధ్యాయ వృత్తినే నిరుత్సాహపరుస్తూ, వచ్చారు ప్రభుత్వాధికారులు.

ఉపాధ్యాయులు తమపరిస్థితిని బాగుచేసుకోవడానికి చాలా కాలమునుంచి ఆందోళన చేస్తూవచ్చారు. ఈఆందోళన అణచి వేయడానికి ప్రభుత్వాధికారులు మొదటినుంచీ ప్రయత్నిస్తూ వచ్చారు. అందరు ఉపాధ్యాయులు ఒకే అర్హత కలిగివున్నా ఒకేవృత్తి అవలంబిస్తున్నా, వీరిలో విచక్షణ చూపించింది ప్రభుత్వం. గవర్నమెంటు స్కూళ్ళు, లోకలుబోర్డు, ఎయిడెడ్ ఉపాధ్యాయులు అని తరగతులుగా విభజించారు. వీరి జీతాలనుకూడా అదేరీతిని నిర్ణయించి...

జీతాలు పై విధంగా ఉండాలని అంటున్నారు.

డబ్బులేదట

దీనికి ప్రభుత్వ సమాధానము విచిత్రంగా ఉంది. ప్రభుత్వమువద్ద డబ్బు తక్కువగా ఉంది అంటున్నారు. అంతే కాదు. ఈ జీతాలతోనే తృప్తిపడాలట. ఇంతకు మించిన అర్థరహితమయిన వాదన మరొకటి ఉండబోదు. అందరికీ విద్య గరపవలసిన బాధ్యత ప్రజాప్రభుత్వానిది...

ఆంధ్రరాష్ట్ర అల్యూమినియం అండ్ ఇత్తడి కార్మిక ప్రతినిధుల సమావేశం

(మా విలేఖరి)

ఆంధ్రరాష్ట్ర అల్యూమినియం ఇత్తడి కార్మిక ప్రతినిధుల సమావేశం రాజమండ్రిలో జనవరి 16, 17 వ తేదీలలో జరిగినది. రెండు రోజుల కార్యక్రమం శ్రీ మెట్ల వెంకట్రావు (బెజవాడ) శ్రీ మావూరి సుబ్రహ్మణ్యం (రాజమండ్రి) గార్ల అధ్యక్షతను జరుపబడినది.

సమావేశానికి 29 గురు అల్యూమినియం, 10 మంది ఇత్తడిపరిశ్రమకు చెందిన కార్మికప్రతినిధులు రాజమండ్రి, విజయనగరం, అనకాపల్లి, పెద్దాపురం, కొవ్వూరు, తాడేపల్లిగూడెం, అజ్జరం (ప. గో. జిల్లా) ఏలూరు, బెజవాడ, ఒంగోలు కేంద్రాల నుండి వచ్చారు.

సమావేశకర్త శ్రీజి. యస్. బాలాజీదాస్ సమావేశ ప్రాముఖ్యతను విపులపరుస్తు యీ క్రింది రీతిని ఉపన్యసించిరి.

"అల్యూమినియం, ఇత్తడి పరిశ్రమలు యుద్ధకాలములో ఎక్కువ అభివృద్ధిలోనికి వచ్చినవి. అల్యూమినియం కార్మికులు రాష్ట్రం మొత్తం మీద 30 కేంద్రాల్లో 5000 మంది కార్మికులకు పైగా, 340 కంపెనీలల్లో పని చేస్తున్నారు. 8 కేంద్రాల్లో సంఘాలు ఏర్పడి 3500 వరకు సభ్యులుగా వున్నారు. ఇదే రీతిగా 20 కేంద్రాలో 4000 కు పైగా ఇత్తడి కార్మికులు 125 కంపెనీలలో పనిచేస్తున్నారు. 3 సెంటర్లలో మాత్రము సంఘాలు ఏర్పడి 700 వరకు సభ్యులుగా చేరారు. ఇత్తడి, కంచు పరిశ్రమ లోటాలు, మరచెంబులు తయారుచేయు 15ఫాక్టరీలద్వారా (కంచుపత్రలంటారు.) చిత్తూరు జిల్లా కాళహస్తిలో జరుగుతూంది. ఈ ఒక్క కేంద్రంలోనే 2200 మంది కార్మికులున్నారు. ఇత్తడి రేకు బిందెలు తయారుచేయు పరిశ్రమ అజ్జరంలో పెద్దపెట్టున జరుగు చున్నది. 1200 మంది కార్మికులున్నారు.

"1945 ఆఖర్లో రాజమండ్రిలో అల్యూమినియం కార్మికులు, అజ్జరంలో ఇత్తడి కార్మికులు, కో-ఆపరేటివ్ యాక్టు క్రింద వుత్పత్తి విక్రయసంఘాలు...

నలగిపోయి. రు. 500నుండి2000వ అడ్వాన్సులు తీసుకుంటున్నారు. యజమానులకు అప్పుగా ఏర్పడి. కూలీలను కొనుటగా తయారై బానిసల తయారు చేస్తుంది. ఈ విధానా వెంటనే అరికట్టాలి.

కార్మికులుసాంఘికదురలవాట్లకులోనై తమస్వల్పరాబడిని దుర్వినియోగం చేకుండా, కట్టుదిట్టాలు చేయాలి. లైబ్రరీ వార్తాపత్రికాపఠన కేంద్రాలు, వయోజన విద్యా ప్రచారంద్వారా రాజకీయ ఆర్థిక సాంఘికాభివృద్ధికై కృషిచేయాలి.

నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు జీవిత ప్రమాణం బట్టి జీతాలు వుండాలి

ఆంధ్ర రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ప్రకటన

"మదరాసు ప్రభుత్వము యీమ ధ్య నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రకటించిన జీతాలు ఉద్యోగులందరిలో తీవ్రమైన అసంతృప్తి కలుగజేస్తోంది.

15 సంవత్సరాలకు ఒక మోక్షమార్గాన్ని చూపెడుతుందన్నమాట. ఈలోగా యీ సేవకుల బ్రతుకు నోరు మెదపకుండా వుండవలసిందే అంటూ ప్రభుత్వ ప్రకటన ఉద్దేశ్యము.

గుల జీతాలను జీవిత పరిమాణమును బట్టి పెంపుదల చేస్తే అందరికీ సమ్మతిమైన మార్గముగా ఉండేది. అది నేడు జరగలేదు.

ఉపాధ్యాయులకు మరీ అన్యాయం

విపరీతమైన వ్యత్యాసాలు

ట్రేడ్‌యూనియన్ల కర్తవ్యం

యులకు రూ 20, లేక రూ 25 యిస్తూ, లోవరు డివిజను గుమస్తాలకు రూ 30, లేక రూ 45 నిర్ణయించారు. ఒకరినుండి యింకొకరిని విడదీయడమే దీని ఉద్దేశము. ఉపాధ్యాయులకిచ్చే జీతాల్లో ఒకే దున్నాను.

ఆంధ్ర ట్రేడ్ యూనియనులు తమ సోదర సంస్థలగు ఉద్యోగుల, ఉపాధ్యాయుల కోర్కెలను బలపరుస్తూ అన్ని విధాల సహాయము చేయాలని కోరు

కనీస జీతాల నిర్ణయానికై కలకత్తా ట్రాంవే పనివారల పోరాటం

(మా విలేఖరి)

కలకత్తా, జనవరి 31

జనవరి 21 వ తేదీ నుండి కలకత్తా లోని ట్రాంవే పనివారు 8 వేలమంది కనీసవేతనాలు కోరుతూ సమ్మె ప్రారం

తిరుగుబాటు సందర్భంలో) జూలై నెలలో జరిగిన ప్రదర్శనాలలో. ట్రాంవే పనివారు ప్రజలతరఫున నిలబడ్డారని ప్రజలు ఎరుగుదురు. అగస్టులో కలకత్తా వీధు

లీగు మంత్రివర్గం కుంటిఎత్తు

అంతా ప్రజలచేతుల్లోవుంది

కరీంనగరం జిల్లాలో పోలీసు రాజ్యం

కరీంనగరం జిల్లాలో ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీలపైనా, ప్రజలపైనా ప్రభుత్వం పెద్ద యెత్తున దాడి ప్రారంభించింది. నాయకులందరిమీదా వారంట్లున్నవి. కార్యకర్తలందరిమీదా కేసులు బనాయించబడినవి. ఉద్యమాన్ని అణచివేయాలని ప్లాను వేశారు.

సిరిసిల్ల తాలూకాలో ఆంధ్రమహాసభ బలంగా ఉన్న గ్రామాలలో మల్లారెడ్డిపేట యొకటి. చుట్టుప్రక్కల 30, 40 గ్రామాలకు ఇది తలమానికంగా ఉన్నది. ఇవటిలనే దోపిడీదార్లకు, లంచగొండి ఉద్యోగులకు వ్యతిరేకంగా ఆ గ్రామ ప్రజలు ఐక్యంగా పోరాడి అనేక విజయాలు సాధించారు.

మల్లారెడ్డిపేటపై దాడి అరెస్టులు, చిత్రహింస

ఇప్పుడు ఆ ప్రాంతపు దోపిడీదారులు, లంచగొండి ఉద్యోగుల కుట్రపన్ని, ప్రజల మీద, నాయకులమీద కేసులు బనాయించారు. మొత్తం 17 మందిమీద కేసు, తాలూకా నాయకులు అమృతలాల్, గోపాల్‌రెడ్డిగార్లను గూడ ఈ కేసులో యిరికించారు. 19 జనవరి (19 ఇస్పందారు) తేదీన పోలీసు సబిన్‌స్పెక్టరు పోలీసు సిబ్బందితో గ్రామంపైన దాడి చేసి 9 మంది గ్రామముఖ్యులను అరెస్టు చేశారు. తక్కిన 8 మంది కొరకు వెతుకుతున్నారు. అరెస్టుచేయబడిన వారిని అరోజే సిరిసిల్ల మున్సిఫ్‌కి చేర్చారు. సబు జైలులో స్థలంలేదని సిరిసిల్ల పోలీసుస్టేషన్ లోనే ఉంచారు. అక్కడ పోలీసులు వారిని అతిక్రూరంగా హింసించారు. లాఠీలతో బాదారు. వారి బంధువులవద్దనుండి రోజుకు 10 రూపాయలు లంచం లాగారు. సబు జైలులో చేర్చినతర్వాత గూడ అందరికాళ్ళకు

మాయిండ్లలోనుంచిధాన్యం ఊడ్చుకపోతారు. ఇక్కడి ప్రజలేమో కూటికి మాడవలసి వస్తుంది." అని ప్రజలు ఖచ్చితంగా చెప్పారు.

ఈవిధంగాం ఈ గ్రామ ప్రజలు ధైర్యంగా పోరాడటం, చూచి దోపిడీదార్ల గుండెలు దడదడ కొట్టుకొనసాగినవి. చుట్టు ప్రక్కల ప్రజలు ఈ గ్రామ ప్రజలను ఆదర్శంగా తీసుకొని తమ హక్కుల రక్షణ కొరకు కదలసాగారు. ఇది చూచి చుట్టు ప్రక్కల దోపిడీదార్లకు, అధికార్లకు వెర్రి యెత్తింది. ఈ గ్రామంమీద దెబ్బ తీస్తేగాని యిక తమ దోపిడీకి రక్షణలేదనుకున్నారు. ఈ ప్రాంతపు దోపిడిదారులు గైసింగారం రాజేశ్వరరావు, అక్కపల్లి గోపాలరావు, రామచంద్రారెడ్డి మున్నగువారున్నూ, తాలూకాలోని యింకా కొందరు దోపిడీదార్లు అగంరావు (చీర్లవంచ), విశ్వనాథరెడ్డి (కనగర్తి), రంగారావు (తాదూరు) వీరంతా కలసి కూడబలుకుకొని అదునుకొరకు చూస్తున్న అధికారులతోగూడ కలసి కుట్రబన్నారు. పోలీసులకు 1500 రు॥ లంచం మేపారు దీని ఫలితమే ఈ కేసులు, అరెస్టులు, హింసాకాండ.

ఆంధ్రమహాసభ కార్యకర్త కిష్టయ్యగారి అరెస్టు
కాళ్ళకు బేడీలు వేసి సిరిసిల్లయంతటా త్రిప్పారు

నాగారంగ్రామ ఆంధ్రమహాసభ కార్యకర్త బి. కిష్టయ్యగారు రాజ్యాంగ సంస్కరణల బహిష్కరణ వారంసందర్భంలో గ్రామాల్లో

స్వాధీనంలో ఉన్న భూములను అక్రమించుకోవడానికి పూనుకొన్నారు.

రైతులు ఆంధ్రమహాసభ నాయకత్వంలో ఐక్యమై ప్రతిఘటించారు. చుట్టు ప్రక్కల పెద్దల యెదుట ఆ భూములపైన హక్కు రైతులదేనని ఆంధ్రమహాసభ నాయకులు నిరూపించి ఒప్పించారు. రైతులా భూములను స్వాధీనపర్చుకొని (కబ్జా) ఎన్నటికీ వదలమని గర్జించారు. ఎవరడ్డం వచ్చినా సరే ఎదిరిస్తామని దృఢ నిశ్చయాన్ని ప్రకటించారు. ఆ దోపిడీ వతందారు నిప్పుదొక్కిన కోతివలె సిరిసిల్ల తాలూకాలోని యితర దోపిడీ వతందారుల వద్దకి, అధికారులవద్దకి తిరుగుతున్నాడు. కరీంనగరం జిల్లాలో దోపిడీ దౌర్జన్యాలకు ప్రసిద్ధిగాంచిన అక్కన్నపేట చొక్కారావు ఇతనికి దగ్గిరబంధువు. ఇతనికి జిల్లా అధికారులతో సన్నిహిత సంబంధాలున్నవి. మల్లారెడ్డి పేట ప్రజలపైన కేసును సృష్టించినపధంగా ఈ గ్రామ ప్రజలపైన గూడా యొక పెద్ద కేసును కల్పించాలని కుట్రలు పన్నుతున్నాడు.

కాల్చి చంపడం, పైగా కేసులు పెట్టడం

సూర్యాపేట తాలూకాలోని బాలెంల గ్రామంలో రిజర్వుపోలీసులు తుపాకులు కాల్చిన ఫలితంగా అమరజీవులు అనంతరెడ్డి, మట్టారెడ్డిగారలు వీరమరణం చెందడం, ఉమార్‌సాహెబు మొదలైన వీరులెందరో తుపాకిగుండ్లు తగిలి తీవ్రంగా గాయపడడం జగద్విఖ్యాతం. ఉమార్‌సాహెబు వెన్నెముక ప్రక్కగా తుపాకిగుండు దూసుకపోయింది. ఇంతకాలం చికిత్సపొందుతున్నా యిప్పటికీ సరిగా కూర్చునేస్థితిలో లేరు. వంగి పనిచేసే అవకాశంలేదు. వీరిమీద, ఇంకా 80 మదిమీదా హత్యాప్రయత్న నేరం మోపబడింది. ఉమార్‌సాహెబును అరెస్టు చేసి జామీనుమీద విడుదలచేశారు. తక్కిన వారినిగూడా అరుస్టుచేయాలని చూస్తున్నారు.

నల్లగొండ జిల్లాలో యువరాజు పర్యటన సందర్భంలో ఈగ్రామానికిగూడ వచ్చారు. ప్రజలు యువరాజు కాళ్ళపైబడి యేడ్చారనీ,

పటేల్ పట్వారీల దోపిడిని ఎదుర్కొన్నారు

నిమ్మపల్లి రైతులను భూములనుండి తొలగించే ప్రయత్నం
రైతులు ప్రతిఘటించి విజయం పొందారు

రైతులలో చీలికలు కలుగజేయడానికి అధికారులకుట్ర

ముస్లిం విద్యార్థుల ప్రార్థనలు

ఉపాధ్యాయులకోర్కెలు అంగీకరించాలి

విద్యార్థులంతా ఉపాధ్యాయుల పోరాటాన్ని బలపరచండి

గుంటూరు, ఫిబ్రవరి 3

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ బి. జగన్నాధరెడ్డి, శ్రీ వి. మధుసూదనరావుగార్లు ఇలా వ్రాస్తున్నారు:

జాతి జీవనంలో వుపాధ్యాయులది చాల కీలకస్థానము. జాతీయజీవనంలో ప్రముఖ పాత్ర వహించి జాతీయాభివృద్ధికి సర్వతోముఖంగా కృషిచేయవలసిన విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పి భావిపౌరులుగా తయారుచేసే మహత్తర బాధ్యత వీరిమీద వుంది. కాని నేటి మన సమాజంలో వీరి వృత్తికిమాత్రం యింతటి ప్రాధాన్యత యివ్వబడలేదు. వారి జీవితం కడు దుర్భరంగా తయారయింది. వీరిలో చాలమందికి యింటి వద్ద పస్తులుండవలసిన పరిస్థితులు ఏర్పడినవి.

ఉపాధ్యాయులు ఈనాడు కోరుతున్న కోరికలు చాలా న్యాయ సమ్మతమైనవి. అవి కేవలం వారికనీస కోర్కెలుమాత్రమే. వారి కోర్కెలను గనుక ప్రభుత్వం పెడచెవిని బెట్టితే చాలవిషమ పరిస్థితులు ఏర్పడతాయి. వేలకువేల విద్యార్థుల విద్యాభివృద్ధికి అటంకం కల్గుతుంది. కాబట్టి యిలాంటి విషమపరిస్థితులు ఏర్పడకుండా తక్షణమే ప్రభుత్వం వుపాధ్యాయుల కోర్కెలను అమలుపర్చాలని కోరుతున్నాం.

తమ కనీస కోర్కెలకోసం వుపాధ్యాయులు సాగిస్తున్న పోరాటాన్ని అన్నివిధాల బలపర్చి వారికి అండగా నిలబడి (బొంబాయి, ఢిల్లీ మొ॥ ప్రదేశాలలోవలె) వుపాధ్యాయులు విద్యార్థుల ఐక్య ఆందోళనతో వారి కోర్కెలను సాధించవలసిందిగా రాష్ట్రంలో విద్యార్థులందర్నీ ముఖ్యంగా స్థానిక విద్యార్థి సంఘాలను కోరుతున్నాము.

రాష్ట్రంలోని విద్యాభిలాషులు, తదితర పెద్దలు, విద్యార్థుల సంరక్షకులు వెంటనే కలుగజేసుకొని వుపాధ్యాయుల కోర్కెలను బలపర్చుతూ విద్యాలయాల్లో విషమ పరిస్థితులు రాకుండా కాపాడాలని కోరుతున్నాం.

బడిపంతుళ్లగోడు

(6 వ పేజీ తరువాయి)

ప్రధాన వ్యాసాలు వ్రాశాయి. వారి కోర్కెలను సమర్థించాయి దుగ్గిరాల బలరామకృష్ణయ్య, చిత్తూరు జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు సి. రామిరెడ్డిగారు మొదలైనవారు ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను బలపరుస్తున్నారు. ప్రజానీకంకూడా తమ పిల్లలకు విద్యగరపే పంతుళ్ళను ఉపవాసాలు పెట్టవద్దని అంటున్నది.

ఈ స్కేళ్ళే అమలుజరిపితే

ప్రభుత్వం ప్రకటించిన ప్రస్తుత స్కేళ్ళను మార్చకపోతే విద్య అభి

ప్రభుత్వం ఇప్పటికైనా మార్చుకోవాలి

ఉపాధ్యాయుల నిరశనవ్రతం సదుపాయం చేయాలని
కామ్రేడ్ వెంకటేశ్వర్లు

కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఇలా ప్రశ్నించారు:

"గ్రాంటులను చాలీచాలక ఇస్తున్నందుకు అసమ్మతి సూచకంగా గుంటూరులోని ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులు నిరశన వ్రతం చేస్తున్నారా?"

విద్యామంత్రి: "నాకు తంతి వార్త వచ్చింది. 'జీతాలు చాల అసంతృప్తికరంగా వున్నవి. గుంటూరు ఉపాధ్యాయులు నిరశన వ్రతం చేస్తున్నారు,' అని మాత్రమే అందులో

బ్రిటిష్ ప్రభుత్వపు ప్రస్తుత విధానంపట్ల లేబరుపార్టీలో తీవ్ర అసంతృప్తి

బ్రిటిష్ లేబరుపార్టీ అనుసరిస్తూన్న సామ్రాజ్యవాద విధానంపట్ల లేబరుపార్టీలోనే నానాటికీ అసంతృప్తి పెరుగుతూంది. ఇంతవరకు పైకి పొక్కని ఈ అసంతృప్తి ఇప్పుడిప్పుడే బహిరంగంగా ప్రదర్శితమవుతూంది. ఇటీవల కామన్సుసభలో కొంతమంది లేబరుపార్టీసభ్యులు బెవిన్ విదేశాంగ విధానాన్ని విమర్శిస్తూ తీర్మానం పెట్టడం ఇందుకు ప్రబల నిదర్శనం.

ఇప్పుడు లేబరు ప్రభుత్వపు విదేశాంగ విధానాన్ని బట్టబయలు చేస్తూ లేబరుపార్టీయొక్క స్పెల్‌థార్న్ ప్రాంతపుశాఖ ఒక శాఖను యితర శాఖలన్నింటికీ పంపింది. డిసెంబరు 20 నాటికి 40 శాఖలు దానికి అవాబు పంపాయి. వాటిలో మూడుతప్ప మిగతావన్నీ దానిని పూర్తిగా బలపరిచాయి. లేబరుపార్టీలో కమ్యూనిస్టులెవ్వరూ లేరన్న విషయాన్ని ఈ సందర్భంలో మరచిపోవద్దు.

లేబరుపార్టీ అధికారవర్గాల్లో ఈ విషయం విపరీతమైన కంగారు కలిగిస్తూంది. స్పెల్‌థార్న్ శాఖపై నీవంగా ... లేబరుపార్టీ కార్యదర్శి ...

ఇప్పట్లోనే అరికట్టకపోతే. ఇక నిద ... ప్రపంచాధిపత్యం కోసం విజృంభించడం ప్రారంభిస్తుంది."

"వివిధ సముద్రాల్లోనూ, యూరప్ ...

కీలకస్థానం. మహత్తరమైన అవకాశాలతో కూడుకొనివుంది

విదేశ విధానంయొక్క ప్రాముఖ్యత

ఆగ్రరాజ్యాలు మూడే

అమెరికా పోకడ

యుద్ధానికే మార్గం

యుద్ధాలకు సోవియటు వ్యతిరేకం

బ్రిటన్ పాత్ర

అభివృద్ధిని నిరోధించడమే లేబరు ప్రభుత్వం పనిగా పెట్టుకుంది

లేబరుపార్టీ ఆశయాలకు భంగకరం

జాగ్రత్త పడాలి

యుద్ధ విరమణకు వీట్-నామ్ సూచనలు

పోలెండులో నూతనప్రజాప్రభుత్వం

"హింసను మేము ప్రోత్సహించలేదు"

ఆర్డినెన్సుపై పిల్లలమర్రి ప్రసంగం.

దేశంలో కూడ జరుగుతున్నది. భూదగ్ధవిధానాన్ని కమ్యూనిస్టులు అవలంబిస్తున్నారని ప్రధాని ప్రకటించడం విచారకరం. అందుకే మాత్రమూ ఆధారం ...

సర్క్యులర్ కేవలం జాతీయతకు విరుద్ధమైనది. ఈ సర్క్యులర్ ప్రకటనను తన వాదానికి పెద్దగా ఉపయోగించుకున్న ప్రకాశంగారిని దానిని సభ్యుల ముందుం ...

హింసను మేము ప్రోత్సహించలేదు

బెంగాలు రైతు ఉద్యమాన్ని గాంధీజీ బలపరచారు

విప్లవ పరిస్థితి ఏర్పడింది

దేశభిమాని ధరావతు

ఆర్డినెన్సు జాతీయోద్యమానికి సమ్మెటపెట్టు

ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా రెండువేల కార్మికుల ప్రదర్శనం

పోలీసులు సర్క్యులర్ ప్రకటించడం అక్రమంకాదు

మన స్వాతంత్ర్య పోరాటాన్ని బలహీనం చేస్తూంది యిది!

ఆర్డినెన్సును వ్యతిరేకిస్తూ దేశభక్తుల ప్రకటనలు

(3 వ పేజీ తరువాయి)

వారు చెప్పినమాటలు యుక్తియుక్తంగాలేవు. అధికారము వహించిన అత్ర తానుకూడా కొంతకాలం కోడలుగావుండి అనుభవించిన ...

దాలముందుకు వస్తున్నారు. ఈసమయంలోనే మద్రాసు రాష్ట్రంలో యీ ఆర్డినెన్సురావడం తీవ్ర నిర్బంధవిధాన మారంభం కావడం మూలాన్నా, తెలంగాణా ప్రజలకు గూడా పెద్ద దెబ్బయినది.

రించుకోవాలనికోరుట ప్రతి దేశభక్తుని కనీస కర్తవ్యమని నా అభిమతము.

ముల్కరాజ్ ఆనంద్ ఖండన

నరసాపూర్ అడ్వొకేట్ల ప్రకటన

జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు

నిజామాంధ్ర మహాసభ నాయకుల ప్రకటన

ఆత్మకూరు తాలూకా కాంగ్రెసు కార్యదర్శి

గుంటూరుజిల్లా ముస్లింలీగ్ కార్యదర్శి

పంచాయతీబోర్డు అధ్యక్షుని ఖండన

పరుచూరు పంచాయతీబోర్డు

25 విద్యాలయాలలో డిటెన్షన్లు రద్దయాయి

ప్రజలంతా విద్యార్థులకు అండగా నిల్చారు

ఆంధ్ర దేశంలో డిటెన్షన్ విధానానికి వ్యతిరేకంగా 10 సం॥ నుండి జరుగుతున్న ఆందోళన యీ సంవత్సరం చరిత్రాత్మక స్వరూపం దాల్చింది. గత అక్టోబరుమాసంలో గుంటూరు, బందరు, వితాపురంలో జరిగిన సమ్మెలు, కాలేజీలు మూసివేయబడుట, పోలీసుల నిర్బంధ విధానం యివన్నీ పాఠకులకు తెలిసిన విషయమే. విద్యార్థులను నీర్చు విప్పివేస్తున్న యీ డిటెన్షన్‌కు వ్యతిరేకంగా అక్టోబరు 18 వ తేదీన రాష్ట్రమంతటా విద్యార్థి ఫెడరేషన్, విద్యార్థి కాంగ్రెసుల ఆదేశానుసారం సమ్మెలుజరిపి పెద్దఎంపో [illegible] దాదాపు నెలరోజుల వరకు జరిగిన బందరు గుంటూరు, విద్యార్థుల పోరాటాలు విజయవంతంగ ముగిసినవి. వెళ్ళగొట్టిన విద్యార్థులను బేషరతుగా చేర్చుకునేటట్లు, సమ్మెలో పాల్గొన్న ఏవిద్యార్థినీ పీరూ పేరా శిక్షించమని ప్రిన్సిపాళ్ళు అంగీక

వీరమాచనేని మధుసూదనరావు

రించక తప్పిందికాదు. ఈ ఆందోళన సందర్భంలో మద్రాసు మంత్రివర్గానికి అనేక రెప్యుటేషన్లు నడపబడినవి. ఈ ఆందోళన అంతాజూచిన తర్వాత డిటెన్షన్ విధానాన్ని విద్యాశాఖ మంత్రి రద్దుపర్చుతాడని విద్యార్థులంతా ఆశించారు. ఆంధ్ర యూనివర్సిటీ అధికారులుగూడ విద్యార్థులకు న్యాయం కలుగజేస్తారని తలచారు.

సిండికేటు సర్క్యులర్ విద్యాశాఖామంత్రి దృక్పథం

[illegible] విద్యార్థులు ఆశించిన విధంగా [illegible] పరిస్థితి కలుగలేదు. విద్యార్థులు వెళ్ళ [illegible] న్యాయం కలుగజేయాలని కాలేజీ [illegible] లో బోర్డ్యం కలుగజేసుకోవాలని, కోర [illegible] విశ్వవిద్యాలయాధికారులు కాలేజీ [illegible] రంగిక విషయాల్లో మేము కలుగజేసుకో [illegible] చెప్పారు. కాని వెంటనే ప్రిన్సిపాళ్ళకు [illegible] మద్దతునిస్తూ, విద్యార్థుల స్వాతంత్ర్య [illegible] అరికట్టి వారికోర్కెలను మంటగలిపే [illegible] సర్క్యులర్‌ను యూనివర్సిటీ [illegible] పంపించింది. దీనికితోడు డి.పి.ఐ. [illegible] హైస్కూలు అధికారులకు [illegible] జారీచేశారు. [illegible] మాత్రమే తయారు [illegible] యీ సామ్రాజ్యవాద విద్యావిధానానికి వ్యతిరేకంగాను, దేశభక్తి యుతమైన నూతన [illegible] విద్యార్థులు జరుపుతున్న [illegible] సామ్రాజ్యవాదులకు వారిదండ్లకు [illegible] మైంది. అందువల్ల దీనిని మొలకలోనే [illegible] యిలాంటి సర్క్యులర్లు తీర్మానాలు [illegible]. బందరు ప్రిన్సిపాలును [illegible] మెంబు యిచ్చినందుకు కాలేజ్ [illegible] సిండికేటువారించేవరకు పెట్టింది [illegible] విద్యార్థుల హౌసత్వహక్కులను అరికట్టే యీ విషయాలలో దేశంలోని ప్రజాప్రభుత్వ పద్ధతులైన నూతవికరింగాలు కలుగజేసుకో లేదు. [illegible] విద్యార్థులు సమ్మెలు చేయరాదని ప్రకటన [illegible] ద్వారా అభివృద్ధిని [illegible] [illegible] తస్మాత ఈ విద్యావిధానము, [illegible] విధానములలో లోపాలున్నవని అంగీకరిస్తాడే. మరొప్రక్క డిటెన్షన్లు రద్దుచేయటానికి బదులుగా 100కి 15 మందిని డిటెయిన్ చేయ్యవచ్చునని సర్క్యులర్ పంపారు. [illegible] ప్రిన్సిపాలు [illegible] [illegible] అనుమతిని [illegible] విద్యార్థులపై నిర్బంధ విధానం ప్రయోగించ [illegible] ప్రారంభించారు.

విద్యార్థుల దృఢనిశ్చయం

విద్యార్థులు [illegible] విరిగి [illegible] [illegible] విధంగా [illegible] విద్యార్థులు [illegible] [illegible], ఈ డిటెన్షన్

విధానం రద్దు అయ్యేవరకు పోరాడాలని దృఢమైన నిశ్చయానికి వచ్చారు. తిరిగి స్కూళ్ళు, కాలేజీలు తెరిచేసరికల్లా కృష్ణాజిల్లాలోని చల్లపల్లి, బందరు, పునాదిపాడు, గన్నవరం, బెజవాడ, నందిగామ, గుడివాడ, అవనిగడ్డ స్కూళ్ళలో సమ్మెలు ప్రారంభించారు. సమ్మెలు [illegible] దెన్నడు లేనంత దిగ్విజయంగా జరిగినవి. గన్నవరం, చల్లపల్లి, బెజవాడ మొదలగు ప్రదేశాలలో పోలీసులు వచ్చి విద్యార్థులపై క్రూరంగా లాఠీ ఛార్జీ చేశారు. విద్యార్థుల అరెస్టులు సాగించారు. కాని విద్యార్థులు మాత్రం జంకలేదు. మరింత పట్టుదలతో సమ్మెలు నడపటం, పోలీసు స్టేషన్లవద్దకు ఊరేగింపులు నడిపి తమ నాయకులను విడిపించుకోవడం ప్రారంభించారు. ఈ పోరాటాలను అణచటం పోలీసుల తరముకూడా కాకపోయేసరికి, విద్యాలయాధికారులు విద్యాలయాలను మూసివేయడం ప్రారంభించారు. చల్లపల్లి స్కూలు 50 రోజులు, మిగిలిన స్కూళ్ళన్నీ 15 రోజులు మూసివేయబడినవి. అధికారులు దాదాపు5000మంది విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆటంకం కలిగించారు. కాని, విద్యాలయాలు మూతబడినా,విద్యార్థులు మాత్రం నిరుత్సాహం చెందక గ్రామాల్లోని ప్రజలలో ప్రచారం సాగించారు.

నెల్లూరులో

నెల్లూరు వెంకటగిరిరాజా కాలేజీలో విద్యార్థులు డిటెన్షన్ వ్యతిరేక సమ్మె జరిపినందుకుగాను ప్రిన్సిపాల్ యిద్దరు విద్యార్థి నాయకులను కాలేజీనుండి వెళ్ళగొట్టి, వారి సర్టిఫికెట్లు సిండికేటుకు పంపించారు. వీరిని తిరిగి చేర్చుకోవటకు పెద్దలవద్ద అంగీకరించిన షరతులను సహితం భంగపరచి వారిపై తిరిగి జరిమానాలు విధించారు. దీనిమీదట విద్యార్థులంతా ఐక్యంగా సమ్మె సాగించారు. దిగ్విజయంగా జరిగింది. పోలీసులు వచ్చారు. అరెస్టు చేశారు. లాభం లేకపోయింది. ప్రిన్సిపాల్ కాలేజీని మూసివేశారు. విద్యార్థిఫెడరేషన్, విద్యార్థికాంగ్రెస్ సంయుక్తనాయకత్వాన 47 విద్యార్థులు కాలేజీ [illegible] నిరశనవ్రతం పూనారు. పట్టణమంతా యీవార్త వ్యాపించింది. [illegible] సహా పట్టణమంతా [illegible] హర్తాలు జరిగింది. 2500 మందితో పేరెంట్సు తరపున బహిరంగసభ జరిగింది. తలలు నెరసిన పెద్దపెద్ద ప్లీడర్లు, డాక్టర్లు సహితం విద్యార్థులను పూర్తిగా బలపర్చారు. డిటెన్షన్ విధానము పూర్తిగా రద్దుచేయాలని తీర్మానం చేశారు. దీంతో కమిటీ దిగివచ్చింది. విద్యార్థుల కోర్కెలను అంగీకరించారు. ఎవ్వరినీ డిటెయిన్ చేయమని హామీయిచ్చారు.

ప్రజాసహకారం పొందగల్గారు

ఈపోరాటంలో ప్రజానీకమంతాలో ఒకటి ప్రజాసహకారం [illegible] ఇ తరు [illegible] విద్యార్థుల పోరాటంవల్ల ప్రజలు కలుగజేసుకోని యీవిధంగా విద్యార్థులకు తోడ్పడలేదు. చల్లపల్లిలో కూడ ఎంతో సంచలనం విద్యార్థులు కల్గించారు. నెల్లూరులో పట్టణమంతా విద్యార్థులను బలపర్చింది. పునాదిపాడు చుట్టుపక్కల 1000 మంది ప్రజలు సంతకాలుపెట్టి విద్యార్థుల పోరాటాన్ని బలపర్చారు. గుడివాడ, గన్నవరం, [illegible] విద్యార్థులను [illegible] ప్రభుత్వ [illegible] [illegible] కూడ నడిపి [illegible] గన్నవరం చల్లపల్లిస్కూళ్ళలో పోలీసులువచ్చి విద్యార్థులను లాఠీచార్జీలు చేసినప్పుడు, చల్లపల్లి [illegible] సహితం [illegible] అనేక ప్రజాసంఘాలు, ప్రజానాయకులు యీ పోరాటాలను బలపర్చారు. ఆంధ్ర కాంగ్రెసు సంఘంవారు మంత్రివర్గానికి ఒక డిమాండ్‌పత్రాన్ని పంపించారు. మద్రాసు [illegible] డాక్టర్లు, ప్లీడర్లు, రాజకీయనాయకులు సామాన్య రైతులుకూడా విద్యార్థులకు అండగా

సర్వ విజయానికి తోడ్పడింది చారిత్రాత్మక సంఘటన.

విద్యార్థి ఫెడరేషన్ రాయబారం

ఈ సందర్భంలోనే సక్లిమెంటరీ [illegible] గడువు పెంచాలనీ, హైస్కూళ్ళ పరిస్థితులు బాగుపర్చాలని విద్యాశాఖామంత్రిని కలుసుకు చెప్పాము. ఆయన డిటెన్షన్ విధానం మంచిదని, విద్యార్థుల్లో డిసిప్లిను లేకుండా పోతుందని చెప్పారు. నేను వారిని ఒకసారి మన ప్రాంతానికివచ్చి ప్రజాభిప్రాయాన్ని కనుక్కోమని కోరాను. దానికి వారు మీ తల్లిదండ్రుల 'పూర్వ'వారి దృక్పథంతప్పు. నేను విషయంలో రాజీనామా యిస్తానన్న, దీనికి అంగీకరించవని దబాయించ ప్రభుత్వం [illegible]. మన పుస్తకం, ఆందోళననుగూర్చి చెప్పినమీద జనవరి 25 వరకు గడువు పెంచుతానన్నారు. (ఆరోజు 21). గడువు ఏ మాత్రం చాలదు 31 వరకు పెంచాలని గట్టిగా కోరినమీదట పెంచారు. ఇదిమాత్రం ఆయన దయాదాక్షిణ్యంవల్లన జరిగిందికాదు. విద్యార్థులు ప్రజా సహకారంతో జేసిన ఆందోళన ఫలితం.

ఐక్య ఆందోళన ఫలితం

రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఐక్య ఆందోళనను [illegible] పునాదిపాడు, గన్నవరం, గుడివాడ, అవనిగడ్డ, నెల్లూరులలో కొంతమంది విద్యార్థి కాంగ్రెసు సోదరులు కలిసివచ్చారు. పోరాటాన్ని విజయవంతంగా ముగించారు. బెజవాడలో మధ్యలో మానివేసి హెడ్‌మాష్టరు గారికి లొంగిపోయారు. మొత్తంమీద కలిసి వచ్చినచోటల్లా విజయాన్ని సాధించారు. రాష్ట్రములో గత 4 మాసాల ఆందోళన ఫలితంగా 25 విద్యాలయాల్లో డిటెన్షన్లు పూర్తిగా రద్దుచేయబడినవి. అనేకచోట్ల చాల తక్కువగా డిటైన్ చేశారు.

కాని రాష్ట్రమంతటను ఆదర్శంగా పోరాడిన బందరు విద్యార్థులు [illegible] పోరాడి [illegible] [illegible] కాని [illegible] 31 మంది విద్యార్థి ఫెడరేషన్ వర్కర్లపై [illegible]

రాష్ట్రంలో [illegible] పోరాటాలన్నీ యీ ఐక్యతతో విజయవంతంగా నడిపిన పోరాటాలందరూ యీ విద్యార్థులపై కేసు ఉపసంహరించాలని ఆందోళన చేయాలని కోరుతున్నాను.

నష్టపరిహారానికై ముస్లింస్త్రీల దావా

పంజాబు ప్రభుత్వం మీద

ఫిబ్రవరి 3 తేదీన సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ భార్యను, మరి 10 మంది స్త్రీలనూ పంజాబు ప్రభుత్వపు ఆర్డినెన్సును ధిక్కరించినందుకై పోలీసులు అరెస్టుచేసారు వారిని లారీలో ఎక్కించి, జనసంచారం లేనిరోడ్డు వెంబడి చాలాదూరం తీసుకుపోయి ఒక నిర్జనప్రదేశం దిగమన్నారు. స్త్రీలు నిరాకరించారు. పోలీసులు బాష్పవాయు బాంబులనుపయోగించారు. ముఖంమీద మెడమీద స్త్రీలకు గాయాలు తగిలాయి. ఆవిధంగా బాష్పవాయువును ప్రయోగించి తమ్ము ఇబ్బంది పెట్టినందుకై పంజాబు ప్రభుత్వంమీద నూన్‌సతి లక్ష రూపాయల నష్టపరిహారానికి దావావేసింది. మరొక ముస్లిం స్త్రీ 10 వేల రూపాయల నష్టపరిహారానికి దావావేసింది.

బీహార్ మంత్రులపై విశ్వాసరాహిత్యం

ముస్లింలీగ్ సభ్యుల ప్రతిపాదన

పాట్నా, ఫిబ్రవరి 6

1946 అక్టోబరు, నవంబరు నెలలలో బీహార్‌లో జరిగిన కలహాలను సమయంలోను అంతకుపూర్వము, తర్వాత కాలంలోనూ అల్పసంఖ్యాకులకు తగు రక్షణ యివ్వలేకపోయినందుకై బీహార్ మంత్రివర్గంమీద విశ్వాసం లేదంటూ నేడుబీహార్ అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడు ఇస్మాయిల్ ఒకతీర్మానం ప్రతిపాదించారు. ప్రధాని కోరికమీద తీర్మానంపై చర్చ ఫిబ్రవరి 12 నాటికి నిర్ణయించబడింది.

ఈతీర్మానం కొరకే అసెంబ్లీసమావేశానికి హాజరయిన 31 మంది లీగుసభ్యులు, విశ్వాసరాహిత్య తీర్మానానికి తేదీనిర్ణయించ బడగానే మరల వెళ్ళిపోయారు.

వేరుశనగ ఉత్పత్తిదార్ల మహాసభ

బుక్కపట్టణం, ఫిబ్రవరి 4

జనవరి 22వ తేదీన సిద్దాపురం (బుక్కపట్టణంఫిర్కా) గ్రామంలో వి. కె. ఆదినారాయణరెడ్డిగారి అధ్యక్షతను దాదాపు 15 గ్రామాలనుంచి రైతుప్రముఖులు 500 మంది సభకు హాజరైనారు. యీక్రింది తీర్మానం సభలో ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

(1) ఇప్పుడు మద్రాసు ప్రభుత్వం వేరుశనగ ధరనిర్ణయంవలన మిల్లుయజమానులు గుత్తవ్యాపారులు బాగా లాభాలుగడించే అవకాశాలున్నాయి. ప్రభుత్వవిధానంలో రెండు ముఖ్యమైన లోపాలున్నాయి. ధరలను కంట్రోలుచేసి ఉత్పత్తిని కంట్రోలు చేయకపోవడం, మొదటిలోపం. వర్తకులమ్మే సరకులకు గరిష్ఠధరలను నిర్ణయించడంతోపాటు రైతుల పంటసరుకులకు కనిష్ఠధరలను నిర్ణయించకపోవడం రెండవలోపం.

ఈరెండులోపాలవల్లనూ, వర్తకులు విపరీతంగా దొంగవ్యాపారాలు సాగించ కలుగుతారు. అందువల్ల ఇటు పుత్పత్తిదారులకుగాని, అటు కొనుగోలు దారులకుగాని, లాభంలేదు. మధ్యదళారీలు మాత్రం ఎక్కువలాభం పొందగలుగుతారు.

మధ్య దళారీల అధిక లాభాలను అరికట్టాలంటే ప్రభుత్వం రైతుల పంట సరకులకు కనిష్ఠ ధరలను నిర్ణయించాలి. ధరల కంట్రోలుతోపాటు వస్తువుల ఉత్పత్తినికూడా కంట్రోలుచేసి సక్రమంగా పంపకం జరిగించేటట్లు చూడాలి.

ఈ దిగువ లెక్కలను పరిశీలిస్తే మణుగు 1కి 3 రూపాయలు చేస్తే న్యాయమని రుజువౌతుంది.

పుట్టి (20 మ॥) వేరుశనగ కాయకు 6 మణుగుల 5 వీశెల నూనె, 100 పావుల పిట్టు, 4 మణుగుల పొట్టు దిగుబడి అవుతాయి. ప్రభుత్వం ఏర్పరచిన కంట్రోలు ధరం ప్రకారం నూనె మ 1కి రు 9 ల చొప్పున లెక్క కడితే మిల్లు యజమానికి

వచ్చే ఆదాయపు మొత్తం	68-15-0
వేరుశనగకాయ పుట్టి ధర, అయ్యే ఖర్చు	51- 0-0
బండి బాడుగలు, కమీషన్లు, మిల్లు యజమాని లాభం వగైరా కలిసి	6- 4-0
మొత్తం ఖర్చు	57- 4-0

అనగా వర్తకులకు అదనంగావచ్చే లాభం పుట్టి 1కి రు 11-11-0 లు. ఈ అదనపు లాభమంతా రైతులకు తగ్గించి వర్తకులు కాజేయ గలుగుతున్నారు. ఉత్పత్తిదార్లకు నష్టం కాకుండా వుండాలంటే యీ దిగువ కోర్కెలను నెరవేర్చవలెనని కోరడమైనది.

(1) రైతులకు యింటివద్ద వేరుశనగ మ 1కి రు 3 లు ధర నిర్ణయించాలి.

(2) నూనె చిల్లర ధర వీశె 1కి 1-4-0 మాత్రమే నిర్ణయించాలి.

(3) వేరుశనక్కాయ పుట్టి 1కి 500 పావులకంటె ఎక్కువగా ఏ ప్రదేశంలోను తీసుకోరాదని ప్రకటించాలి.

(4) ప్రభుత్వ నిర్ణయాలను ఉల్లంఘించే దొంగ వ్యాపారస్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి.

(5) నూనె దొంగమార్కెట్టులోకి పోకుండా జాగ్రత్తవహించాలి.

(6) మన రాష్ట్రమునకు సరిపోగా మిగిలిన నూనెను మాత్రమే ఇతర రాష్ట్రాలకు ఎగుమతి జేయడానికై పర్మిట్లు యివ్వాలి.

(మొదటి పేజీ తరువాయి)

నెహ్రూను ప్రభుత్వం తన వ్యతిరేక పార్టీపైల ఉపయోగించదని హామీ ఏమున్నది, శాంతి రక్షణలో ప్రభుత్వంతో సహకరిస్తాముగాని, సిద్ధాంతరీత్యా [illegible] తీర్మానాన్ని బల [illegible] అన్నారు.

[illegible] వెంకటరావు (కాంగ్రెసు)గారు ఆర్డినెన్సును బలపరిచారు. ఇప్పుడు బాధ్యతాయుత ప్రభుత్వం ఉన్నదిగనుక ఆర్డినెన్సులకు ఆక్షేపణ ఉండకూడదని. ప్రజాతంత్ర పద్ధతులకు కొత్తవ్యాఖ్యానంచేశారు. రష్యాలో అయితే ఆశాంతిని అణచేందుకు ఇంతకన్నా తీవ్రమైన చర్యలు తీసుకొనేవారన్నాడు. కాని, మనదేశంలో స్వతంత్రంలేదని, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశంపై పెత్తనం చలాయిస్తూ, స్వతంత్ర్యోద్యమాలను విచ్ఛిన్నం చేయజూస్తున్నారన్న సంగతిని వీరు మరచారు. స్వతంత్ర పోరాటం సంయుక్త ప్రజాసంఘటన అనే అంశాలనే వీరె గమనించకుండా మాట్లాడారు.

ఆర్డినెన్సుగా బలపరుస్తూ ఫెర్నాండిజ్ (యూనియనిస్ట్), ఆర్. సుబ్బఅయ్యర్‌గార్లు మాట్లాడారు.

ఈరోజుగూడా తీర్మానంపై చర్చ సాగుతున్నది.

(2 వ పేజీ తరువాయి)

చెప్పిన మార్గాంతరాలనె సూచిస్తున్నది.

సామ్రాజ్యవాదులు తమ ఎత్తుగడలతోను, కాంగ్రెస్ లీగునాయకులు తమవిధానాలతోను ప్రజలను సంఘర్షణలో పెంచుతున్నారు. వీరు ప్రజలముందు పెడుతున్నవి రెండుమార్గాలు. పరుజనలో నైనాసరే, కలహమైనాసరే. రామేమో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పెత్తనం క్రింద దాసులుగా ఉండిపోవాలి.

పరిష్కారమార్గం పోరాటమే

ఈ దుస్థితి విదిలించుటకి ఒకేమార్గ [illegible] కాంగ్రెసు వారలు, లీగువారలు, హిందువులు, ముస్లిములు అందరూచేరి, తమ నాయకులు అనుసరిస్తున్న రాజీపంథానుండి వైదొలగేటట్లు చేయాలి. ఒప్పారమైన బ్రిటిష్ ప్రణాళికను పట్టుకొని ప్రాకులాడకుండా తమ నాయకులపై ఒత్తిడి తేవాలి. ప్రజలందరికి ఆహారం,[illegible], అర్పిదాయిఅస్వయం నిర్ణయహక్కును హామీయిస్తూ, ఆ ప్రాతిపదికపై సంయుక్త స్వతంత్రపోరాటాన్ని నడిపేటట్లుచేయాలి. ఇలా తమనాయకులను మార్చగలశక్తి సామర్థ్యాలు కాంగ్రెస్, లీగ్ సామాన్యసభ్యులకూ కలిగేవరకు ఈ క్లిష్ట సమస్య పరిష్కారంకాదు.

అమెరికా గొంతెమ్మ కోరికలు

సోవియటు బ్రిటన్ల ఆక్షేపణ

న్యూయార్కు, ఫిబ్రవరి 6

పసిఫిక్కు మహాసముద్రంలో ఇదివరకు జపాను మాండేటరీ పాలనక్రింద ఉండిన దీవులన్నిటినీ, ఇకముందు అమెరికా ఏకైక ధర్మకర్తృత్వంక్రింద ఉండాలని అమెరికా ప్రభుత్వపు కోరిక. ఈ దృష్టితో మిత్రరాజ్య సమితికి కొన్ని ముసాయిదా ఒడంబడికలను దాఖలుచేసింది కూడా.

సోవియటు, బ్రిటన్లు రెండూ ఈకోరికను నిరాకరిస్తూ అమెరికా ప్రభుత్వానికి [illegible] వ్రాశాయని 'న్యూయార్కుటైమ్సు' పత్రిక ప్రకటించింది.

జపానుతో శాంతిఒడంబడిక జరిగేవరకు ఈ దీవుల సమస్యను వాయిదావేయాలని సోవియటు వ్రాసిందట. బ్రిటన్ కూడా అదే సూచన చేసిందని 'న్యూయార్కుటైమ్సు' ప్రకటించింది.

గ్రీకు అంతరంగిక పరిస్థితులను పరిశోధించాలి

యుగోస్లావియా - బల్గేరియాల సూచన

పారిస్సు, ఫిబ్రవరి 6

యుగోస్లావియా - బల్గేరియాలే గ్రీసులో గెరిల్లా పోరాటాలను రెచ్చగొడుతున్నాయని గ్రీసు ఫాసిస్టు ప్రభుత్వం చేసిన ఫిర్యాదును గురించి విచారణ చేయుటానికి మిత్రరాజ్య విచారణ కమిటీ ఒకటి పారిస్సు వచ్చింది.

తమ సరిహద్దు ప్రాంతంలో పరిశోధన జరపటానికి తమ కేమీ అభ్యంతరం లేదని యుగోస్లావియా ప్రతినిధి యీ కమిటీతో చెప్పాడు. కాని, గ్రీసు గెరిల్లా పోరాటానికి గ్రీసుప్రభుత్వ ఫాసిస్టు విధానాలనే అసలు కారణమని, కాబట్టి గ్రీసు అంతరంగిక పరిస్థితులనుకూడ పరిశోధించాలని అతను సూచించాడు.

ఈవేళ బల్గేరియా ప్రతినిధి మాట్లాడుతూ గ్రీసుప్రభుత్వ ఆరోపణలు సత్యదూరమన్నాడు గ్రీసు అంతరంగిక పరిస్థితులను పరిశోధించాలనే సూచనను బలపరచాడు.

Edited, Printed & Published by Katragadda Balagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada. Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE